నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 31, మే 2023 16 పేజీలు



## సైదాపురం చెరువుపై రియల్టర్ల కన్ను

- రియల్ ఎస్టేట్ పేరుతో చెరువును పూడుస్తున్న వైనం
- గతంలో ఉన్న తహశీల్దార్ భూమిని మాన్యువల్ కన్వర్షన్ ఇచ్చారు : రియల్టర్
- భూమి కన్వర్షన్ లేదు : తహశీల్దార్



16 లో..

# ఫోకస్ అంతా దశాబ్ది ఉత్సవాలపైనే

- వరుస సమావేశాల నిర్వహణ
- పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు



ప్రభాతవార్త - సూర్యాపేట : సుధీర్ఘ పోరాటం. ఎందరో త్యాగాల ఫలితం. 1969 నుండి 2014 వరకు ఐదు దశాబ్దాల పాటు దశల వారీగా కొనసాగిన ఆందోళనలు. విద్యార్థులు, యువతీ యువకులు, వివిధ పార్టీల నాయకులు, వృద్దులు సైతం తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొని పోరు సాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ఎన్నో ఆశలు, ఆశయాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు పాలకులు కృషి చేస్తున్నారు. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నెలకొన్న ఉద్యమాల దృష్ట్యా 2010లో శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. సదరు కమిటీ ఆరు ప్రతిపాదనలు చేయగా 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కోరుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసింది. 2013, అక్టోబర్ 3న

2 లో..

## రాష్ట్ర ప్రగతిని చాటేలా

# దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

ప్రజాప్రతినిధులు, అధికారులను, ప్రజలను భాగస్వాములను చేస్తూ సమన్వయంతో విజయవంతం చేద్దాం... రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్‌రెడ్డి



భువనగిరి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు నిండి 10వ వసంతంలోని అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు సూచనలు, ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను తీసుకురావడం జరిగిందని, ఈ సంవత్సరాలలో ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా వినూత్న పథకాలు అమలు చేస్తూ అన్ని రంగాలలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని , అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొమ్మిదేళ్ళలో సాధించిన విజయాలను, ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలియజేసేలా ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరి సహకారంతో భాగస్వాములను చేస్తూ గ్రామ, పట్టణ స్థాయిలో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ విషయమై నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజాప్రతినిదులు, అధికారులతో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత జిల్లా అధికారుల భజన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన




## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయిని అడ్డుకున్న త్రిబుల్ ఆర్ భూ బాధితులు



- భూ బాధితులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తత
- ఆందోళనకారులు తంగేళ్లపల్లి రవికుమార్, గూడూరు నారాయణరెడ్డిలను అరెస్టు చేసి తుర్కపల్లి పోలీసు స్టేషన్‌కు తరలింపు
- కలెక్టరేట్ కార్యాలయం ముందు గడ్డిని దగ్ధం చేసి రాస్తారోకో ధర్నా చేసి నిరసన తెలిపిన రైతులు

వివరాలు 16 లో..

# ఫోకస్ అంతా దశాబ్ది ఉత్సవాలపైనే

మొదటి పేజీ తరువాయి

, అక్టోబర్ 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించింది. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు బిజెపి మద్దతుతో లోక్‌సభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభలో ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014(తెలంగాణ బిల్లు) ప్రవేశపెట్టింది. 2014, మే 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. అదే సంవత్స రం జూన్ 2న దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర ్భవించింది. నాటి నుండి ప్రతి సంవత్స రం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్ని అధికారకంగా జరుపుకుంటున్నారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్స వాల నిర్వహణకు నిర్ణయించింది. దశాబ్ద కాలంగా రాష్ట్ర ప్రగతిని చాటి చెప్పేందుకు గ్రామ గ్రామాన ఉత్స వాలను ఘనంగా జరిపేందుకు చర్యలు తీసుకుంటుంది. దీంతో ఒక వైపు అధికారులు, మరో వైపు ప్రజాప్రతినిధులు ఈ వేడుకల విజయవంతంపై ఫోకస్ పెట్టారు. జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ క్రమంలో గత నాలుగు రోజులుగా అధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 29న తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతకుమారి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వేడుకల నిర్వహణకు సంబంధించి సూచనలు, సలహాలు ఇచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించి సూచనలిచ్చారు. రాష్ట్ర మంత్రి గుంత ఒడ్ల జగదీష్‌రెడ్డితో పాటు ఎంపిలు, ఎమ్మెల్యేలు, మూడు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్‌ల కార్యాలయాల్లో ఆయా మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులతో కలెక్టర్‌ల సమక్షంలో సమావేశాలు నిర్వహించి దశాబ్ది ఉత్స వాల విజయవంతానికై సూచనలిచ్చారు. దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా పల్లె ప్రగతి నిర్వహణ విషయమై ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీరాజ్ కమీషనర్ ఈ సందర్భంగా పల్లె ప్రగతి విజయవంతానికి తీసుకోవాల్సి న చర్యలను తెలియజేశారు. ఒకే రోజు మండల, జిల్లా, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాల విజయవంతంపై ఫోకస్ పెట్టారు. ఉత్స వాల నిర్వహణ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభిస్తారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణంలో సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉత ్స వాలను ప్రారంభిస్తారు. జూన్ 3న తెలంగాణ రైతు దినోత్స వం, 4న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్స వం, 5న తెలంగాణ విద్యుత్




విజయోత్స వ ం, 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగు నీటి దినోత్స వం, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న తెలంగాణ సంక్షేమ సంబరాలు, 10న తెలంగాణ సుపరిపాలనా దినోత్స వం, 11న తెలంగాణ సాహిత్య దినోత్స వం, 12న తెలంగాణ రన్, 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్స వం, 14న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్స వం, 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్స వం, 16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్స వం, 17న తెలంగాణ గిరిజన దినోత్స వం, 18న తెలంగాణ మంచి నీళ్ల పండుగ, 19న తెలంగాణ హరితోత్స వం, 20న తెలంగాణ విద్యా దినోత్స వం, 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్స వం, 22న అమరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా రాజకీయ పార్టీల నాయకులు కూడా తెలంగాణ దశాబ్ది ఉత్స వాల నిర్వహణకు సమాయాత్తం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనంటూ ఉత్స వాల సందర్భంగా ఆ పార్టీ నాయకులు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించనున్నారు. గ్రామాల్లో ర్యాలీలు చేపట్టనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి బిజెపి లోక్‌సభ, రాజ్యసభలో మద్దతు తెలిపిందని, అంతే కాకుండా ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు బిజెపి ఎప్పుడూ ముందుంటుందని ఆ పార్టీ నాయకులు కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నద ్ధమవుతున్నారు. హైద్రాబాద్‌లోని గోల్కొండ కోటలో వేడుకలను ప్రారంభించనున్నారు. చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్‌లను ప్రత్యేక రాష్ట్రాలుగా 2000 సంవత్స రంలో బిజెపి ఏర్పాటు చేసింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆవిర్భావ దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బిజెపి ఏర్పాట్లు చేసు ్తంది. పలువురు కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించనుంది. ఏది ఏమైనప్పటికీ ఈ సారి ఆవిర్భావ దినోత్స వ వేడుకలను అధికారకంగా ఒక వైపు ప్రభుత్వం, మరో వైపు రాజకీయ పక్షాలు ఘనంగా నిర్వహించనున్నాయి.

## సొంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు



**బీబీనగర్, మే 30 ప్రభాతవార్త :** గత రెండు రోజుల క్రితం బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు బండారి రమేష్, రొంపి భిక్షపతి, రాజయ్యలు మంగళవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాయరావుపేట గ్రామ సర్పంచు బొర్ర సంతోష రమేష్, బిఆర్ఎస్ నాయకులు యర్కల దర్శన్‌గౌడ్, రొంపి ఆనంద్, పోచయ్య, రాపోలు రమేష్, చిత్తారి, కృష్ణ, స్వామి తదితరులున్నారు.

## చౌటుప్పల్ రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు

**చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త :** చౌటుప్పల్ మండలంలో విజయవాడ–హైద్రాబాద్ రహదారిపై ఉన్న రెస్టారెంట్స్‌పై జిల్లా ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారులు డా॥సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిల ఆద్వర్యంలో మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్స్‌లో అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్స్ నుంచి వివిధ రకాల ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి హైద్రాబాద్‌లోని టెస్టింగ్ ట్యాంబ్‌కు పంపించారు. సేకరించిన ఆహారం కల్తీగా తేనిల వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయిని అడ్డుకున్న త్రిబుల్ ఆర్ భూ బాధితులు



**భువనగిరి ప్రభాతవార్త :** త్రిబుల్ ఆర్ రోడ్డు బాధిత రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కాన్వాయిని అడ్డుకొని తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఊహించని విధంగా పోలీసుల కళ్లు కప్పి మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకోవడంతో మంత్రితో సహా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కంగుతిన్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర అసహనానికి గురైన మంత్రి పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు తేరుకొని ఆందోళన కారులను చెదరగొట్టి భూ బాధితుల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకుడు తంగేళ్లపల్లి రవికమార్ బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రైతు సంఘాల నాయకులు, ఇతర ఆందోళన కారులను అరెస్ట్ చేసి, డిసిఎం వ్యాన్‌లో తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులకు నిరసనగా రైతులు కలెక్టరేట్ కార్యాలయం ముందు గడ్డిని దగ్ధం చేసి హైదారాబద్ వరంగల్ హైవే పై ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు 21 రోజులపాటు జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం వేడుకలపై మంగళవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల కలెక్టర్ల, అధికారుల సన్నాహా సమావేశానికి ముఖ్యఅతిధిగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విచ్చేశారు. సుదీర్ఘంగా ఐదు గంటలపాటు ఉత్స వాలు నిర్వహణపై ప్రజాప్రతినిధులతో, అధికారులతో చర్చించారు. సాయంత్రం తిరిగి మంత్రి ఎమ్మెల్యేలతో కలిసి తన కాన్వాయ్‌లో బయలుదేరారుతుండగా అప్పటికే గత రెండు రోజుల నుండి త్రిబుల్ రోడ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో రైతులు 48 గంటల రిలే నిరాహార దీక్షలు కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించు కోవాలని బాధితుల సంఘం పోలీసులను త్వరగా వారందుకు నిరాకరిం చారు. ఏ విధంగానైనా మంత్రిని అడ్డుకోవాలని, సమస్యను ఆయన దృష్టికి తీసుకురావాలని, 200 మంది రైతులు నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్దకు చేరుకున్నారు. పోలీసులు ముందస్తుగా గేటు మూసి వేయడంతో రైతులంతా అక్కడనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉధృత వాతావరణం నెలకొంది. జరుగుతుండగానే పోలీసులు మంత్రి కాన్వాయ్‌ని ఎమ్మెల్యేల కారులను, కలెక్టర్ బంగ్లాకు వెళ్లే రెండవ గేటు ద్వారా దారి మళ్లించారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టి ఆందోళన కారులు అటువైపు పరిగెత్తి మంత్రి కాన్వాయి మీద పడి ఆడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేల, అధికారుల కార్లు ఎక్కడెక్కడ ఆగిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను చదరగొట్టి మంత్రి కాన్వాయిని ఎమ్మెల్యేల కార్లను పంపించారు. రోడ్డు మీద దొరికిన వారిని దొరికినట్లుగా అరెస్టు చేసి డీసీఎం వ్యాన్‌లో ఎక్కించి తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించారు.











# ఉద్యోగుల సమస్యలపై ఎంఈఎఫ్ నిరంతర పోరాటం

కోదాడ టౌన్, మే 30 ప్రభాతవార్త



ప్రస్తుత విద్యా సంవత్సరానికి ముందే ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలోని ఎంఎస్ కళాశాల ఆవరణలో ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లెనిన్ అధ్యక్షతన నిర్వహించిన ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని అదే విధంగా గ్రామాల్లో మాదిగ విద్యార్థులకు విద్య పట్ల చైతన్యం కలిగించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా సంఘ సభ్యులు పనిచేయాలన్నారు. నేడు మునగాల మండలంలో మహనీయులు అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతి భాపూలే, బుద్దుడు విగ్రహ విష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా మాదిగ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎంఈఎఫ్ సభ్యత్వ నమోదు, సంఘ కార్యాలయం ఏర్పాటు వంటి అంశాలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు, పులి వెంకటేశ్వర్లు, పాతకొట్ల ప్రకాష్, అన్నపంగు లచ్చయ్య, వీరభద్రం, గంధం రంగారావు, గంధం బుచ్చారావు, ఇరుగు కిరణ్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, తమలపాకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా సిఐటియు

కోదాడ టౌన్, మే 30 ప్రభాతవార్త

దేశంలో, రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు జెండా అండగా ఉంటుందని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు.సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో కూరగాయల మార్కెట్‌లో సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి వివిధ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తుందన్నారు. కార్మికుల వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ అనేక రకాల సౌకర్యాలను కార్మికులకు వెంటనే కల్పించాలనితః పోరాటం చేస్తుందని వారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న యాజమాన్యాలు వారికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు.



కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియు చేస్తున్న పోరాటానికి అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్యాలు, దాసరి శ్రీనివాస్, కార్మికులు సత్తిరెడ్డి, శరభందరెడ్డి, శ్రీను, రాంబాబు, వెంకన్న, ఉపేందర్, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద బ్రాహ్మణులకు ఆర్థిక చేయూత

కోదాడ రూరల్, మే 30 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేద బ్రాహ్మణులకు హరిహర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతనందిస్తామని ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి నాగేంద్రశర్మ, కొండపల్లి వేణు, ఎంవిఆర్ఎస్ శర్మలు పేర్కొన్నారు. మంగళవారం సర్వబ్రాహ్మణ సంక్షేమ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. శుభ అశుభ కార్యాలతో పాటు ప్రతిభ కలిగిన బ్రాహ్మణ విద్యార్థులకు విద్యనభ్యసించేందుకు ఆర్థిక తోడ్పాటు నందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహాయం అందించేందుకు ఆర్థికంగా బలపడిన బ్రాహ్మణులు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం బాధ్యులు చిలుకమర్రి కృష్ణ, వారణాసి రామ్మూర్తి, హనుమంతు శాస్త్రి, ఎంవిఎస్ శాస్త్రి, పవన్,శేఖర్,రామానుజచార్యులు, తుంగతుర్తి శేషగిరిరావు పాల్గొన్నారు.

# రక్త చలన సంగీతం కవితా సంపుటి ఆవిష్కరణ

కోదాడ టౌన్, మే 30 ప్రభాతవార్త



కామ్రేడ్ రిక్కల సహదేవ్‌రెడ్డి 35వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా తాను రచించిన రక్త చలన సంగీతం కవితా సంపుటి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ద్వితీయ ముద్రణ ఈ రోజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ విమలక్క సభాధ్యక్షత వహించగా సహదేవ్‌రెడ్డి సోదరీమణులు రాజేశ్వరి, లక్ష్మి, అల్లుడు రాముల ద్వారా పుస్తకావిష్కరణ జరిగింది. సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 1988, మే 25న ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు పట్టుకుని మూడు రోజులు చిత్రహింసలు పెట్టి ఎప్పటిలా ఎన్‌కౌంటర్ కట్టు కథ అల్లారన్నారు. ఒక గుర్తు తెలియని శవంగా ప్రకటించారు. సహదేవ్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఇప్పటికీ ఒక అనుమానమేనన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రిక్కల సహదేవ్‌రెడ్డిను నేటి తరానికి పరిచయం చేయడం కోసం ది ్వతీయ ముద్రణకు వచ్చిందని, ఈ పుస్తకాన్ని తెలుగు సమాజం ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సమాఖ్య బృందం సభ్యులు మల్సూరు, రాకేష్, సౌమ్య బృందం పాటలు పాడారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్, మే 30 ప్రభాతవార్త

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జుకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు ఒరుగంటి కిట్టు, కళ్యాణి, కోట వెంకటేశ్వరరావు, పద్మ, వందనపు దయాకర్, మహాలక్ష్మి, అర్వపల్లి శ్రీనివాసరావు, పద్మజ, కృష్ణకుమారి, దేవరశెట్టి ఉమారాణి జ్ఞాపకార్థం హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు మృతి

కోదాడ రూరల్, మే 30 ప్రభాతవార్త



బిజెపి పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, సాతులూరు హనుమంతరావు, నూనె సులోచన, కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, యాదా రమేష్, కొండ్లే రవి, దుగ్గి వెంకటేష్, భాగ్యలక్ష్మి, ఏపూరి గణేష్, మునగ నరేష్, సతీష్, ఒరుగంటి పురుషోత్తం, భాగ్యమ్మ, పిడతల శంకర్‌లతో పాటు పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

# లక్ష్య సాధనకు కృషి చేయాలి

నడిగూడెం, మే 30 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభను చాటడంతో మంగళవారం విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. చల్లా వరలక్ష్మి 9.5, కొత్తపల్లి నవీన్ 9.0 జీపీఏ సాధించడంతో విజయీభవ ట్రస్టు అధ్యక్షులు సిహెచ్. రాజశేఖర్ ప్రతిభా పురస్కారం, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. చదు వులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, ట్రస్టు నిర్వాహకులు రామారావు, సైదులు, ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులు

నడిగూడెం, మే 30 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌విఆర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 4వ తరగతి పూర్తి చేసిన 9 మంది విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సీట్లు సాధించినట్లు కరస్పాండెంట్ కాసాని ఉపేందర్ తెలిపారు. 2023 – 24 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులు 5వ తరగతిలో చేరనున్నారు. పగడాల జయంతి, మందా మృదులత, బూరెబోయిన నవదీప్, పెండెం సంజయ్, దార హర్షవర్ధన్, గుండు భానుప్రసాద్, పల్లె లివింగ్‌స్టన్, రేఖ కౌశిక్ తేజ, సంపతి ఇందు విద్యార్థులు సీట్లు సాధించారన్నారు. సదరు విద్యార్థులను ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బిజెపి నాయకుల సంతాపం

నడిగూడెం, మే 30 ప్రభాతవార్త

బిజెపి కోదాడ పట్టణ అధ్యక్షుడు నకిరేకంటి జగన్‌మోహన్‌రావు మృతి పట్ల మండల బిజెపి నాయకులు సంతాపం ప్రకటించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, ఉపాధ్యక్షుడు లతీఫ్, నాయకులు శోభారాణి, పరబ్రహ్మచారిలు సంతాపం ప్రకటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

కోదాడ రూరల్, మే 30 ప్రభాతవార్త



విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలోనే వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఆత్మవిశ్వాసం, ప్రేరణ కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించి వారికి పురస్కారాలు అందజేయడం పట్ల ట్రస్టు అధ్యక్షులు చారుగండ్ల రాజశేఖర్‌ను అభినందించారు. అనంతరం 125 మంది విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి వంగవీటి లోకేష్, పైడిమర్రి రామారావు, బడుగుల సైదులు, బండారు శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రజా సంఘాల నాయకులపై దాడికి సిపిఎం ఖండన

*మునగాల, మే 30 ప్రభాతవార్త*




అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని వారి పక్షాన పోరాటం చేస్తున్న సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలీసులు దాడి చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న మోతె మండలం విభళాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని, అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, మండల సిపిఎం కార్యదర్శి గోపాల్‌రెడ్డిలతో పాటు నాయకులపై పోలీసులు మూకుమ్మడిగా దాడి చేశారని ఈ దాడిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలన్నారు. భాద్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నందిగామ సైదులు, పోటు పుల్లయ్య, రావులపెంట బ్రహ్మం, వట్టెపు చిన్న సైదులు, ముల్కలపల్లి సైదులు, రావులపెంట వెంకన్న, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పగటి కలలు కంటున్న బిజెపి, కాంగ్రెస్

*నల్లగొండ టౌన్, మే 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలలు కంటున్నాయని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో సబ్బండ వర్గాలు, సకల జనులు సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగు పెట్టబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రూపంలో లబ్ది జరిగిందని, ముఖ్యంగా వ్యవసాయ రంగం చాలా అభివృద్ది చెందిందన్నారు. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులు చాలా సంతోషంగా ఉన్నారని, దేశంలో అత్యధిక జీతాలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ఇప్పటికే 1.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలో మరో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత టిఆర్‌ఎసదేనన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ది సాధించిన తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ప్రతిపక్షాలు అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నాయన్నారు. దేశ ప్రజలు కూడా కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజక వర్గాల్లో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

*కనగల్, మే 30 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు, రేణుక ఎలమ్మ అమ్మవారు, జమదగ్ని మహాముని కళ్యాణోత్సవ కార్యక్రమాలను మంగళవారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు రామకృష్ణ శర్మ కళ్యాణ విశిష్టతను, సంప్రదాయాలను వివరించగా భక్తులు ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరీంపాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, వైస్ ఎంపిపి శ్రీధర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్ అలుగుబెల్లి నరసింహారెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు అయితగోని స్వామి గౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు, బచ్చన్నగూడెం సర్పంచ్ రామ లచ్చయ్య, ఎంపిటిసి సుధాకర్‌రెడ్డి, హరికృష్ణ, మైనార్టీ నాయకులు హన్ను, ఉయ్యాల నరేష్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కక్కుర్తి వల్ల ఆగమాఘమైన రైతులు

*మర్రిగూడ, మే 30 ప్రభాతవార్త*

భారీ వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఎగుమతులు లేక కళ్లాల వద్దనే నెల రోజులుగా పడిగాపులు కాస్తూ మంగళవారం కురిసిన భారీ వర్షాలకు రైతులు అగమాఘం అయ్యారు. అకాల వర్షాలు, ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వడంతో ధాన్యం రాశుల అడుగు భాగంలోని ధాన్యం మొలకెత్తి రైతులు భారీ నష్టానికి గురయ్యారు. మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన శివన్నగూడెం, మర్రిగూడ, నామాపురం, ఎరుగండ్లపల్లి, ఖుదా భక్షుపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో భారీ వర్షాలకు రైతులు నష్టపెకుండా సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహించడంతో ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దవ్వడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. మంగళవారం కురిసిన వానతో ఎరుగండ్లపల్లి రైతు వేదిక వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో అజిలాపురం, తిరుగండ్ల పల్లి, తమ్మడపల్లి, ఎరుగండ్లపల్లి, నరసింహాపురం గ్రామాలకు చెందిన 95 మంది రైతులు నిల్వ ఉంచిన నాలుగు వేల క్వింటాళ్ల ధాన్యం కుప్పలు వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు 19 లారీలలో ఎగుమతి అయినప్పటికీ మరో 15 లారీల ధాన్యం ఎగుమతి చేయడానికి సిద్దంగా ఉందన్నారు. నెల రోజులుగా అక్కడనే ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో రైతు కుటుంబాలు బజారున పడ్డాయి. హమాలీలను స్థానికులను తీసుకోవద్దని, బీహార్ రాష్ట్రానికి సంబంధించిన హమాలీలను మాత్రమే వినియోగించాలని జాప్యం చేయడంతోనే ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే తహసీల్దార్ జిల్లా అధికారులతో చర్చించి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో భారీగా ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. కమీషన్ల కోసమే స్థానిక హమాలీలను వద్దని బీహార్‌కు చెందిన హమాలీలను ఏర్పాటు చేయాలన్న అధికారుల అనాలోచిత నిర్ణయం రైతుల పాలిట శాపంగా మారిందని పలువురు రైతులు లబోదిబోమంటున్నారు. రైతులకు సంబంధించిన ధాన్యాన్ని తేమ శాతం, హమాలీలతో సంబంధం లేకుండా వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారు. రైతుల సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఆశాలకు ఎగ్జామ్ రద్దు చేయాలి

*నల్లగొండ టౌన్, మే 30 ప్రభాతవార్త*

గత 18 సంవత్సరాలుగా ఆశా వర్కర్లుగా పనిచేస్తున్న వారికి ఎగ్జామ్ పెట్టి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమని వెంటనే ఎగ్జామ్ రద్దు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం డి. మహేశ్వరి అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, ఆసుపత్రిలో డెలివరీలు చేయించడం ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఇంత పనిచేస్తున్న ఆశాలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కనీస వేతనం, పెన్షన్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్దత సౌకర్యాలు ఏమీ ఇప్పటి వరకు ఆశాలకు కల్పించలేదన్నారు. కనీసం ఫిక్స్‌డ్ వేతనం కూడా ఇప్పటి వరకు నిర్ణయించలేదన్నారు. పైగా రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా ఆశాలకు ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణత సాధించని ఆశాలను ఇంటికి పంపాలని నిర్ణయం చేసిందన్నారు. ఈ నిర్ణయం ఆశాలను కించ పరచడంతో పాటు ఆశాల సీనియారిటీలని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఆశాలకు నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకుని పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాల కనీస వేతనం రూ. 18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యల పరిష్కారానికి జూన్ 5న ఆశాడే సమావేశాల సందర్భంగా పిహెచ్‌సిల ముందు, 12న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 25 మందితో జిల్లా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపాక లక్ష్మీనారాయణ, మహేశ్వరి, తవిటి వెంకటమ్మ, వసంత, రమావత్ కవిత, సుజాత, పార్వతమ్మ, మమత, జయమ్మ, ధనలక్ష్మి, నాగమ్మ, విజయ, పద్మ, ఇందిర, కోరె లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమం పరిశీలన

*అనంతగిరి, మే 30 ప్రభాతవార్త*



మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు సంబంధించిన అనుమానాల నివృతి కొరకు ఆరోగ్య పరీక్షల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మీప్రసన్న, రాగమౌనిక, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్. మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రాధా కిరణ్, విజయ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

*నూతనకల్ 30 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో చోటు చేసుకుంది. రైతు ఇటికాల గణేష్ తన వ్యవసాయ పొలంలో రోజువారిగా మేపుతుండగా గేదెకు కరెంట్ వైర్ తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.60 వేల విలువ చేసే గేదె మృతి చెందడంతో రైతు బోరున విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నిర్వహణ లోపం - ప్రజల అసంతృప్తి

*మునగాల, మే 30 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో డ్రైనేజి సమస్య నిర్వహణ లోపంతో ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజుల క్రితం డ్రైనేజి పూడికతీతలో భాగంగా డ్రైనేజిలపై తీసిన సిమెంట్ బిల్లలను పూడిక తీయకపోవడం, తిరిగి వేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దీంతో ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, జిఎంఆర్ సంస్థ ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో మండల కేంద్రంలో ఇలాంటి పరిస్థితి నెలకొనడం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రమాదాలు జరిగి డ్రైనేజిలో పడిపోయే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కిరాణ దుకాణాల ముందు డ్రైనేజిలపై మూతలు తీయడంతో వినియోగ దారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగి వ్యాపారాలు దెబ్బతింటున్నాయన్నారు. 15 రోజులు గడుస్తున్నా నిర్వహణ సంస్థ పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పనులు చేపట్టకపోగా ఉన్న వాటిని చేసినట్లుగా డ్రైనేజిలపై మూతలు తొలగించడంతో సమస్య తీవ్రతరమైందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## కృష్ణ! కృష్ణా!! ఎన్ని రోజులీ వ్యథ!!!

*మర్రిగూడ, మే 30 ప్రభాతవార్త*

మర్రిగూడ మండలానికి అన్ని గ్రామాలకు గత పది రోజులకు పైగా కృష్ణా నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ గ్రామంలో ఏమున్నది గర్వకారణమన్నట్లుగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు కూడా నిర్లక్ష్య ధోరణిలో నీటిని అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై ప్రభాతవార్త ఆరా తీయగా కోదండాపురం మోటార్ల మరమ్మత్తులు, లింగోటం ట్యాంకర్ల క్లీనింగ్‌ల కారణంగా కృష్ణా వాటర్ గ్రామాల్లో తగు రీతిలో సరఫరా కావడం లేదని అధికారుల సమాచారం. ఏది ఏమైనప్పటికీ రెండు, మూడు రోజుల్లో సరిపడా కృష్ణా నది నీటిని సరఫరా చేయకపోతే గ్రామపంచాయితీల నుండి నీరు అందజేయాల్సిందిగా పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ, అంకమ్మ విగ్రహ ప్రతిష్టలు

మఠంపల్లి మే 30 ప్రభాతవార్త



మండలంలోని వరదాపురంగ్రామంలో పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మ, అంకమ్మ, ఇంద్రవెల్లి ముత్యాలమ్మ, పోతురాజు ల వి గ్రహ ప్రతిష్ఠ కార్య క్రమం కన్నుల పండువగా జరిగింది. ఉదయం 4.30ని.లకు సు ప్రభాత సేవ, గణపతిపూజ, పుణ్యహావాచనం, లక్ష్మణోద్దారణ, నవకలశపూజ కార్య క్రమాలను శాస్రోక్తంగా నిర్వహించారు. 9.30 గం.లకుదేవతా విగ్రహాలకు జలాభిషేకం, పాలాభిషేకం తదితర కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను గ్రామస్థులు ఊరేగింపుగా తీసుకెళ్లి 108 బిందెలతో జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూరి అఖి ల, ఉపసర్పంచ్ బత్తుల శంకరయ్య, బచ్చలకూరి బాబు, గ్రామపెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 30 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ దేవాలయ ఆవరణలో మంగళవారం ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ జిల్లా పర్యవేక్షకులు ఎం.శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా గడిచిన 76 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.9.9 లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచు వెలువర్తి యాదగిరి, ఎపిజివిబి మల్కాపురం బ్రాంచ్ మేనేజర్ సత్యవాణి, రమేష్, శంకరయ్య, చంద్రశేఖర్, నవీన్, ప్రతాప్‌రెడ్డి, జంగారెడ్డి, సాయిదుర్గా సేవా సమితి సభ్యులు, పోలీసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులున్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్వరలో అన్నపూర్ణ క్యాంటిన్ ఏర్పాటు

**: ఎమ్మెల్యే కూసుకుంట్ల**

చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ అభివృద్ధి, చేపట్టిన పనులు, ప్రజా మనస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. చౌటుప్పల్‌లోని చిన్నకొండూరు రోడ్డులో గల స్మశాన వాటికకు దారి కేటాయించేందుకు రూ.50 లక్షలు మంజూరు చేస్తూ తీర్మానించారు.డ్రైనేజి, సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజల సౌలభ్యం కోసం చౌక ధరలో ఆహారాన్ని అందించేందుకు అన్నపూర్ణ క్యాంటిన్ నిర్మాణం కోసం రూ.30 లక్షలు నిధులు మంజూరు చేయాలని కౌన్సిల్ సమావేశం తీర్మాణించింది. ఇంటి పనులను తగ్గించి ప్రజలపై భారం తగ్గించేలా చర్యలు తీసు కోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు రోడ్డు క్రాస్ చేస్తే చాలు వివిధ కారణాలతో పట్టణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసుల చలానాలను వేయకుండా చూడాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యం

**: ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

బీబీనగర్, మే 30 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో మండలంలో రెండో ఉత్తీర్ణత సాధించిన కొండమడుగు ఉన్నత పాఠశాల విద్యార్ధిని కురిమిళ్ల సింధును అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, పంచాయతీ కార్యదర్శి కె.అలివేలు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ కనకబోయిన రాజమల్లేశం, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, గాండ్ల బాలరాజు, పంజాల రమేష్‌గౌడ్, పెంటబోయిన ఎట్టయ్య, ఎండి.మున్నా, వార్డు సభ్యులు తదితరులున్నారు.



## బహిరంగసభను విజయవంతం చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్**

హుజూర్‌నగర్ మే 30 ప్రభాతవార్త




జూన్ 4న భద్రాద్రి కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయం ఆవరణ ఎదురుగా జూన్ 4న జరిగే బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేసేందుకు సిపిఐ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ ప్రభావం లేకుండా ఎన్నికలు, రాజకీయాలు ఉండవన్నారు. మతతత్వ, కులతత్వ రాజకీయాలను ఎదిరించేందుకు బలమైన ప్రత్యామ్నాయం సిపిఐ అన్నారు. దేశంలో నియంతృత్వ పోకడలను, రాజ్యాంగ వ్యతిరేక శక్తులను సిపిఐ సమర్థవంతంగా ఎదుర్కొంటుందన్నారు. జూన్ 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేసి సిపిఐ నాయకులు, కార్యకర్తలు తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, మామిడి వెంకయ్య, పొనుగుపాటి వాసుదేవరావు, జక్కుల శ్రీనివాస్, చక్రాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

హుజూర్‌నగర్‌టౌన్ మే 30 ప్రభాతవార్త

ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షనందు ఎంపిపిఎస్ గోవిందపురం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సోమవారం వెలువడిన గురుకుల ప్రవేశ పరీక్షలో ఎంపిపిఎస్ గోవిందపురం పాఠశాలనుండి 19 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 15మంది విద్యార్థులకు సీట్లు లభించాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులుమాబాషా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గోవిందపురం పాఠశాల సీట్లు సాధించినందుకుగాను ఇట్టి విద్యార్థులకు సహకరించిన 8వ వార్డు కౌన్సిలర్ సౌజన్యకు, 9వ వార్డు కౌన్సిలర్ ధనమ్మకు, పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ శైలజకు, విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చిన దాతలకు, తల్లిద ండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సీట్లు సాధించినందుకు మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాధాదుర్గ, సీఆర్‌పి సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గొట్టె శ్రీనివాస్,ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని 17వ వార్డు రత్నానగర్‌కు చెందిన కడగంచి వెంకటేశం వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ సిఫార్సుతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.2 లక్షల ఎల్‌ఓసి చెక్కును మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, డివైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎండి.ఖయ్యూం పాషా, నాయకులు గంట్ల శంకర్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులున్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**తుంగతుర్తి 30 ప్రభాతవార్త**

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని బిల్డింగ్ వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ రాష్ట్ర కార్యదర్శి కోటం రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయాలని ప్రయత్నిస్తే కార్మికులు ప్రతిఘటిస్తారని అన్నారు. కార్మికులకు పని భద్రత కల్పించాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో సిఐటియు పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో వందల సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న చట్టాలను తొలగించి కోడ్‌లుగా కుదించిందని దీని వల్ల కార్మికుల బ్రతుకులు ఆగమయ్యాయని అన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం సిఐటియు పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎలుక సోమయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లేపాక నగేష్, కార్యదర్శి మన్సూర్ అలీ, రమేష్, ప్రభాకర్, అబ్బాస్, కొమురయ్య, శేఖర్, సతీష్, శివ, ఎల్లయ్య, ఫకీర్ ఖాసీం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు బిజెపినే ప్రత్యామ్నాయం

**చిట్యాల, మే 30 ప్రభాతవార్త**

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి బిజెపినే ప్రత్యామ్నాయమని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాజన సంపర్క్ అభియాన్ అనేది తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా జూన్ 1 నుండి అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గత తొమ్మిది సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. సంక్షేమంలో, మౌళిక రంగాల సదుపాయం కల్పించడంలో దేశ చరిత్రలో 2014 ముందు తరు వాతగా గర్వంగా చెప్పుకోవచ్చన్నారు. మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలలో కార్య కర్తలు, నాయకులు, వివిధ మోర్చాల సమ్మేళనం



అసెంబ్లీ వారీగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్ర మంత్రులతో మీడియా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాలతో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లలో ఏ ఒక్కటీ బిఆర్ఎస్ గెలుచుకునే అవకాశం లేదని, ఒకటి, రెండు సీట్లు గెలిచినా దోచుకున్న డబ్బు సంచుల ద్వారా గెలవవచ్చు కానీ వారి పనితనం వల్ల కాదని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు దోచు కోవడం దాచుకోవడంలో సిద్ధహస్తులని చమత్క రించారు. కృష్ణా నది మీద ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, బందారపు లింగస్వామి, శేపూరి రవీందర్, మైల నరసింహ, కూరెళ్ల శ్రీనివాస్, గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గీత భీమా దరఖాస్తు గడువు పొడిగించాలి

**నూతనకల్ 30 ప్రభాతవార్త**



గౌడ కులస్తులకు, గీతా కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న గీత భీమా కొరకు దరఖాస్తు గడువును పొడిగించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ మంగళవారం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. గౌడ కులస్తులకు భీమా పథకం యొక్క వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులు వివరించకపోవడంతో అవగాహన కలగలేదని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రతి గ్రామం తిరిగి గౌడ కులస్తులకు భీమా పథకన పట్ల అవగాహన కల్పించి భీమా దరఖాస్తుకు కావాల్సిన పత్రాలను తీసుకోవాలని కోరారు. అవగాహన కల్పించకుండానే గడువు ముగిస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గడువు పొడిగించకుంటే గౌడ కులస్తులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు.

## దశాబ్ది ఉత్సవాలపై అవగాహన

**తిరుమలగిరి 30 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 2వ తేది నుండి పది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో అధికారులు పాలు పంచుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎంపిఓ మారయ్య, డిప్యూటీ తహసీల్దార్ కల్యాణ్, మండలస్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగనివాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

**చిట్యాల, మే 30 ప్రభాతవార్త**



తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం పథకంలో ఆర్యవైశ్యులకు తగిన ప్రాధా న్యత ఇవ్వాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నిరుపేద ఆర్యవైశ్యులు తమ కులవృత్తులైన వ్యాపారం చేసుకుంటున్నారని వారికి ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను నిరుపేదల అర్హులైన ఆర్యవైశ్యులకు వర్తింపజేయాలనాన్నారు.

## ముదిరాజ్‌లను అన్ని రంగాల్లో అభివృద్ధిపరచాలి

**చిట్యాల, మే 30 ప్రభాతవార్త**



ముదిరాజ్‌లను సామాజిక, రాజకీయ, ఆర్థిక అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి 53 శాతం ఉండగా అందులో ముదిరాజ్‌లు 20 శాతం ఉన్నారని తెలిపారు. అందులో 70 శాతం మంది ముదిరాజ్‌లు భూమిలేని నిరుపేదలని వివరించారు. తేనె, పండ్ల సేకరణ, చెరువులలో చేపల సేకరణ వృత్తులలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వృత్తిదారులకు ఇచ్చే లక్ష రూపాయల సహకారాన్ని నియోజకవర్గంలోని ఐదు వేల ముదిరాజ్ కుటుంబాలకు అందజేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బిసి ఏ లో చేర్చాలని, గత ఎన్నికలకు ముందు వచ్చిన టూ వీలర్ వాహనాలను రెండవ విడత ఇవ్వాలని కోరారు. ముదిరాజ్‌లకు శాశ్వత జీవిత భీమా చేయించాలని, చెరువులలో నీటిని నింపి చేపల సీడ్ వేయాలని, సొసైటీలకు చేపల మార్కెటింగ్‌కు కావాల్సిన పెట్టుబడి బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయాలని, ముదిరాజ్ భవన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గుడిసె పద్మ, జెల్ల చంద్రయ్య, పారిజాత, గుడిసె నరసింహ, నీలా స్వామి, గుర్రం జంగయ్య, లింగస్వామి, తిక్కల ఆంజనేయులు, నీలా నరసింహ, పీక నరసింహ, నూతి మల్లయ్య, జోగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సిఎం సహాయనిధి

**శాలిగౌరారం 30 ప్రభాతవార్త**



పేదవారికి సిఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. మంగళవారం మండలం లోని ఇటుకలపాడు గ్రామానికి చెందిన నారగాని వెంకన్నగౌడ్‌కు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేలు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యానికయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేషరాజుపల్లి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు అల్లి రామ్మోహన్‌రాజ్, చివుట సైదులు యాదవ్, సుల్తాన్ శ్రీనివాస్, మేడిపల్లి రవి పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ధరఖాస్తులకు ఆహ్వానం

**చిట్యాల, మే 30 ప్రభాతవార్త**

రాబోయే విద్యా సంవత్సరం జూన్ 3వ తేదీ నుండి చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రంలో చేరుటకు ధరఖాస్తులు చేసుకోవాలని కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు బోయ శ్రీనివాస్ తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు భవిత కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో మానసిక, శారీరక కార్యక్రమాలను ప్రతి రోజు నిర్వహిస్తూ వారిలో మార్పులు చేస్తూ సమాజంలో స్వతహాగా జీవనం గడిపేలా తయారు చేయునట్లు ఆయన తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఆవుల గీత 9701375606ను సంప్రదించవచ్చని తెలిపారు.

## చల్లబడ్డ వాతావరణం, ఊపిరి పీల్చుకున్న ప్రజలు

**నేరేడుచర్లటౌన్ మే 30 ప్రభాతవార్త**



ప్రస్తుత వేసవికాలంలో నిన్నటి వరకు తీవ్రమైన ఎండలు, వడగాలులకు తల్లడిల్లిన ప్రజలు నేడు మంగళవారం ఊహించని విధంగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీలు ్చకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ వేసవికాలంలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో వీధుల్లోకి రాలేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. వీధి వ్యాపారులు, చిరువ్యాపారులు, ఆటోరిక్షా కార్మికులు, హమాలీలు, కూలీలు తమ వృత్తిని చేసుకోలేక సతమతమైపోయారు. ఉక్కపోతతో, వేడిగాలులతో వృద్ధులు, చిన్నపిల్లలు అసహనానికి గురయ్యారు. నేడు శీతాకాలం, వర్షాకాలంవలె మబ్బులతో నిండి చలిగాలులు వీచడంతో ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో ప్రజలు ఉపశమనం పొందారు.

## టూవీలర్స్ మెకానిక్‌లో (బైక్ మెకానిక్)లో ఉచిత శిక్షణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

స్టేట్ బ్యాంక్ ఇండియా గ్రామీణ ఉపాధి శిక్షణా సంస్థ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల నిరుద్యోగ గ్రామీణ యువకులకు 30రోజుల పాటు టూవీలర్స్ మెకానిక్‌లో (బైక్ మెకానిక్) ఉచిత శిక్షణను భోజన వసతి సౌకర్యములతో ప్రారంభిస్తున్నామని తెలిపారు. 19 నుండి 45 సంవత్సరాలు మధ్య ఉండి 10వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ యువకులు ఎస్‌బిఐ ఆర్సెటి రాంనగర్ నల్లగొండ యందు 04.06.2023వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బిఐ అర్సెటి డైరక్టర్ ఇ. రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్: 9701009265 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకై 200పైగా కంపె నీలలో ఉద్యోగాల కల్పన కొరకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు ఎస్ఎస్‌టిఐ శిం రోడ్డు విద్య నగర్, హైద్రాబాద్ నందు మే 27 మరియు 28వ తేదీలలో జరగవలసిన కౌశల్ మహోత్సవ మెగా జాబ్ మేళా జూన్ 3 మరియు 4వ తేదికి వాయిదా వేయబడింది. కావున ఇట్టి మా ర్పును గమనించగలరు. మరియు ఆసక్తి గల అభ్యర్థులు ఎన్ఎస్‌డిసి కౌశల్ మహోత్సవ్ పోర్టల్ యందు రిజిష్టర్ చేసుకొని జూన్ 3మరియు 4వ తేదిలలో ఎన్ఎస్‌టిఐ, శివం రోడ్డు, విద్యనగర్, హైద్రాబాద్ నందు హాజరు కాగలరు.

## నేడు నకిరేకల్‌లో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం

కట్టంగూర్, మే 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహనకు ఈనెల 31న బుధవారం నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్ నందు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గారి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత వెల్లడించారు. ఈమేరకు ఎంపిడిఓ వివరాలను వెల్లడిస్తూ ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు ఉదయం పదిగంటల వరకు విధిగా హాజరుకావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఉత్సవాలను విజయంతం చేయాలి

డిండి, మే 30 ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని డిండి ఎంపిడిఓ గిరిబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ బీరప్ప, తహాశీల్దార్ కుందేటి చంద్రశేఖర్‌లు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం వారు దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దశాబ్ది ఉత్సవానలను ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్య క్రమంలో ఎంపిఓ వెంకటేష్, స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్న, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కుప్పకూలిన పెంకుటిళ్లు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని నివాసముండే తీర్థాల మల్లయ్యకు చెందిన పెంకుటిళ్లు మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కుప్పకూలింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా బలమైన గాలులు వీస్తూ, భారీ వర్షం కురవడంతో ఆ పెంకుటిళ్లు తడిసి ముద్దయ్యి ఒక్కసారి భారీ శబ్ధంతో కూలిపోయింది. అయితే ఆ పెంకుటింట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు మల్లయ్య కోరాడు.

## కన్నుల పండువగా అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు





నకిరేకల్, మే 30 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో నూతనంగా సర్వాంగా సుంద రంగా నిర్మించిన శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం ప్రతిష్టాపన ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం స్వామివారి ఆలయంలో ఉదయం ప్రాత:కాలపూజ, జపములు, యంత్రములకు, ప్రతిష్టామూర్తులకు అభిషేకము, హోమము, గ్రామోత్సవము, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వ హించగా పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం మహాస్నాపనము, క్షీరతర్పణం, ధాన్యాధివాసము, శయ్యాధివాసము, పుష్పాధివాసము, ప్రతిష్టాహోమములు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, స్వస్థి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి సేవలో పాత్రులయ్యారు. ఆయా కార్యక్రమాల్లో కర్నూల్ పురో హితులు శ్రీసాబాదకాల్వ సుధాకర్‌చాం (హరినారాయణ గురుస్వామి),ఆలయ పూజారి వావిలాల నాగఫణిశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నారి రామచంద్రయ్య, కార్యదర్శి ఆరాల వెంకటేశ్వర్లు, పాలవెల్లి విశాఖ, శేషరాజుపల్లి వీరస్వామి, తేలుకుంట్ల రాజు, చింతల యాదయ్య,అబ్బవోని జయకృష్ణ, రావిరాల మల్లయ్య, రావిరాల జగదీష్, బాలస్వామి, రామకృష్ణారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, రావిరాల దయాకర్, సంజీవరెడ్డి, గోపిశెట్టి గిరిబాబు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది న్యాయమైన కోర్కెలను తీర్చాలి

### సంఘం రాష్ట్ర నాయకులు చిత్తలూరి జానకిరాములు

కట్టంగూర్, మే 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్స్, స్వీపర్స్, ఎలక్ట్రిషియన్స్, వాటర్‌మెన్స్, డ్రైవర్ల తదితర సిబ్బంది న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంఘం రాష్ట్ర నాయకులు చిత్తలూరి జానకిరాములు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు జెఎసి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు దశలవారీ పోరాటాల్లో భాగంగా స్థానిక సర్పంచి చెనగోని సతీష్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్‌లకు వినతిప్రతాన్ని అందజేశారు. ఈసందర్భంగా జానకిరాములు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తమకు పిఆర్‌సిలో ప్రకటించిన విధంగా కనీస వేతనాలను చెల్లించాలని, జనాభా ప్రాతిపదికన ఉద్యోగులను పెంచాలని, పెండింగ్‌లోవున్న వేతనాలను చెల్లించాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై రాజకీయ నాయకుల వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలి. కార్మికులకు సంబంధించిన అంశాలలో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యుల జోక్యాన్ని అరికట్టాలని, అలా జోక్యం చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పొన్న అంజయ్య, ఎం.వెంకన్న, యలగందుల బాలచందర్, కానుగు వెంకన్న, కాపుగంటి శ్రీను, యర్కల సత్తయ్య, అంజయ్య, లక్షమమ్మ, రేణుక, యాదగిరి, అంజమ్మ, గిరి, సైదులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి

కోదాడ రూరల్, మే 30 ప్రభాతవార్త

వైద్యుల నిర్లక్ష్యంతో సమయానికి రాక ప్రభుత్వాసుపత్రిలో శిశువు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. భాదితులు తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం మండలం కరివిరాల(పెరికగూడెం) గ్రామానికి చెందిన మానస పురిటి నొప్పులు రావడంతో సోమవారం ఆసుపత్రికి తరలివచ్చారు. వైద్యులు పరిశీలించి వాతం నొప్పి అని అన్నారని, మరలా అదే విధంగా నొప్పులు రావడంతో మంగళవారం తెల్లవారుజామున నర్సులు వైద్యురాలికి సమాచారం అందించారు. ఆమె రాలేనని చెప్పడంతో నర్సులు నిర్లక్ష్యంగా కాన్పు చేశారని, శిశువుకు ప్రమాదంగా ఉందని, ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని హడావిడి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యులు కూడా అందుబాటులో లేకపోవడం, అంబులెన్స్ డ్రైవర్ ప్రైవేట్ ఆసుపత్రికి రానని చెప్పడంతో శిశువు మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. భాదితులు డాక్టర్లను నిలదీశారు. సంబంధిత వైద్యులు ఎటు వెళ్లారని ప్రశ్నించారు. వైద్యులు అందుబాటులో ఉంటే శిశువు బ్రతికి ఉండేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

## మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్థానిక జిఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో మహిళలకు వివిధ ఆటల పోటీలను మంగళవారం నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియా సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. విజేతలకు ఈ నెల 5న జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, సీనియర్ పవో బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, సేవా కో ఆర్డినేటర్ తిరుపతి తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎలిగేడు ఎంపీపీ తనుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర దశాబ్ది వేడుకల సన్నాహక సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. 21 రోజులపాటు నిర్వహించే ఉత్సవాలను అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,తహసీల్దార్ నాగరాజమ్మ,ఎంపీవో అనిల్‌రెడ్డిలతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతోషిమాత బ్రహ్మోత్సవాలు

ప్రభాతవార్త – సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ స ంతోషిమాత దేవాలయం ప్రతిష్టించి 28 స ంవత్సరాలు పూర్తి అయిన సందర ్భంగా మంగళవారం బ్రహ్మోత్స వాలను ఘన ంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స ంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ సంతాన నాగదేవతలకు పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ ఎ ంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కలశ స్థాపన, పుణ్యాహవచనం, మంటపారాధన పూజలు నిర ్వహించారు. లక్ష్మీగణపతి, రు ద్ర లలిత హోమం, మహా పూర్ణాహుతి అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారికి కుంకుమార్చన, గాజుల, మల్లెల పూజ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్స వాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా



వెంకటేశం గుప్తా, మురళీధర్, కోశాధికారి రామ్మూర్తి, సభ్యులు అశోక్, యాదగిరి, రామయ్య, బ్రహ్మయ్య, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, ఆలయ అర్చకులు వంశీకృష్ణ శర్మ, కృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు, ఆలయ మేనేజర్ పురుషోత్త ం తదితరులు పాల్గొన్నారు.

# మేళ్ళచెరువు మండల అభివృద్ధే ప్రధాన ఆశయంగా పని చేయాలి

**- మండల సభలో ఎంపిపి పద్మ సైదేశ్వరరావు పిలుపు**




**మేళ్ళచెరువు మే 30 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ మేళ్ళచెరువు మండల అభివృద్ధే ప్రధాన ఆశయంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక శ్ర ద్ధ చూపాలని పిలుపునిచ్చా ్చరు. మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 9,542 మంది రైతు లకు రూ.11 కోట్ల 22 లక్షల 23వేలు రైతుబంధు అందజేశామని, 4,780 మంది రైతులకు రైతుబీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామన్నారు. తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు మాట్లాడుతూ 11,721 కుటుంబాలకు రేషన్ కా ర్డు ద్వారా 2,165 క్వింటాళ్ల ఉచిత బియ ్యం అందజేశామన్నారు. పంచాయితీరాజ్ సహాయక ఇంజనీర్ రంగరాజు మాట్లాడుతూ ఎస్‌డిఎస్ పథకంలో 69 పనులు రూ.2 కోట్ల 70లక్షల నిధులు, ఎన్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకంలో 11 పనులు రూ.కోటి 52 లక్షలు, సిడిపిలో 7 పనులు రూ.35లక్షలు, ఎంపి నిధులు 5 పనులు, రూ.19లక్షలు, ఎస్‌టిఎస్‌జిఎఫ్‌లో 3పనులు, రూ.2 కోట్ల 15లక్షలు, మండల జనరల్ ఫండ్ 24పనులు, రూ.42లక్షల నిధుల తో సిసి రోడ్లు, లింక్‌రోడ్లు, మురికి కాలువల నిర్మాణములు, వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయనిఅన్నారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ గొర్రెల పథకంలో 538మంది లబి ్ధదారులను ఎంపిక చేశామన్నారు. ఏపిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ 672 సమభావన సంఘాలకు, 23 గ్రామసంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు రూ.62 కోట్లు అందజేశామని, రైతులకు ధాన్యం కొనుగోలుకు రూ.32 కోట్లు చెల్లించామన్నారు. ఏపివో శైలజ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకంలో 11,785 కుటుం బాలకు జాబ్‌కార్డులు ఇచ్చామని, కూలీలకు రూ.55 కోట్ల 67లక్షలు చెల్లించామన్నారు. నర్స రీలలో లక్ష 79 వేల మొక్కలు పెంచుతున్నామన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ అన్ని రకాల మందులు సిద్ధంగా ఉనా ్నయని, వైద్య సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. పోలీస్‌శాఖ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాటుసారా తయారీ అమ ్మకాలు అరికట్టాలని కోరారు. రైతులకు నకిలీ విత్తనములు అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలుంటాయని అన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణ మాట్లాడుతూ మండలంలోని 41 అంగన్‌వాడీ కే ంద్రాల గురించి, పోషణ అభియాన్, పోషణ పక్వాడ్ గురించి వివరించారు. కందిబండ సర్పంచ్ అబ్రహాం, ఎంపిటిసి పుష ్ప మాట్లాడుతూ కందిబండ గ్రామంలో చుక్క కూడా మిషన్ భగీరథ నీరు అందడం లేదని ఆందోళన వ్య క్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో కుక ్కలు, కొండముచ్చులు, కోతులు బెడద ఎక్కువగా ఉందని అనేక మంది ప్రజాప్రతినిధులు అందోళన వ ్యక్తం చేశారు. మండలకేంద్రమైన మేళ్ళచెరువు మేళ్లచెరువులో ప్రధాన రహదా రిపై అన్ని దుకాణాల ముందు రహదారిని భారీ స్థాయిలో ఆక్రమించుకునా ్నరని, సిమెంట్ లారీలు ఎక్కువగా తిరు గుతుండటం వల్ల రహదారి ఆక్రమణ వలన ప్రమాదాలు అధికమవుతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి ఆక్రమణలను ఆర్అండ్‌బి శాఖ, పోలీస్‌శాఖ కలిసి తొలగించాలని డిమాండ్ చేశారు. మం డలంలోని 672 సమభావన సంఘాలకు లీడర్లను కొత్త వారిని ఎంపిక చేయాలని, చాలా సంవత్స రాల నుంచి కొ నసాగుతున్న లీడర్లను మార్చి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ప్రజాప్రతినిధులంగా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద ్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, మండల విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, గార్లపాటి వాసుదేవరావు, ఏపివో వీరయ్య, ఆర్అండ్‌బి ఏఈ శివకుమార్‌తో పాటు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అవగాహన సదస్సు



అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**హాలియా, ప్రభాతవార్త. మే 30 :** హాలియాలోని కొత్తపల్లి రైతు వేదికలో ఏకే పౌండేషన్ అధ్వర్యంలో పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అధ్యక్షతన అగ్రికల్చర్ రిసెర్చ్ సెంటర్‌లో పని చేస్తున్న ప్రముఖ సీనియర్ శాస్త్రవేత్తలచే అన్నదాతలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వరి రకాలు, వరి, పత్తి విత్తనాల కొనుగోలులలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, నిమ్మ, బత్తాయి తోటలలో మేలయిన యజమాన్య పద్దతులు, నేలల సంరక్షణ, వరి , పత్తిలో పురుగులు, తెగుళ్ల, చీడ పీడల యజమాన్య పద్దతలు తదితర అంశాలపై వివిద ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు చేస్తూ రైతులు అడిగిన సందేహాలని నివృత్తి చేశారు. అనంతరం పౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు అండగా పౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని, అదే విధంగా మును ముందు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు, ప్రోగ్రాం కోఅర్డినేటర్, హెడ్ కంపసాగర్, హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శివప్రసాద్, పల్‌రెడ్డి పౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, తిమ్మాపురం ఉపసర్పంచ్ తుమ్మరగోటి రమేష్, రైతు సంఘాల నాయకులు, రైతులు, పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు చైతన్యవంతం కావాలి: సంకినేని





సమావేశంలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

**ప్రభాతవార్త – సూర్యాపేట :** మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున మహిళలంతా బిజెపికి అండగా నిలవాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన పార్టీ మహిళా మోర్చా పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర శకుంతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంకినేని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. రోజు రోజుకు మహిళలపై అఘాయిత్యాలు, పెరిగిపోతున్నాయన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గత పాలకులు పావలా వడ్డీకి రుణాలు ఇస్తే కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆర్థిక భద్రత కరువైందన్నారు. బతుకమ్మ చీరెల పంపిణీలో కూడా అవకతవకలు చోటుచేసుకున్నాయన్నారు. మహిళలు చైతన్యవంతం కావాలన్నారు. స్వచ్ఛభారత్ పథకం కింద ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 12 వేలు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందించడంతో పాటు ఇళ్లు లేని వారందరికీ ఆవాస్ యోజన పథకం కింద ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి కరణం పరిణీత, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు అయినాపురపు శ్యామల గౌరీ, కౌన్సి లర్లు చలిగంటి సరిత, మహాలక్ష్మి, మహిళా నాయకులు నాగారపు మణెమ్మ, గరిగంటి సమత, దోసకాయల మౌనిక, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# కమలంలో సీనియర్లకు,కొత్తవారికి మధ్య సయోధ్య లోపం

**ఏకపక్ష నిర్ణయాలతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సీనియర్‌లు**

**తిరిగి కాంగ్రెస్ గూటికి వలసలు**



**చండూరు,30మే,ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గం కమలంలో గత కొంతకాలంగా సీనియర్లకు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా పార్టీలో చేరినవారికి మధ్య సయోధ్య ఉండటం లేదని ప్రచారం జరుగుతోంది. రాజగోపాల్‌రెడ్డి మండల,పట్టణ కమిటిల ఏర్పాటులో తన అనుచరులకే ప్రాధాన్యతనిస్తూ నియామకంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కొందరు సీనియర్‌లు అసహనంతో ఉన్నారు. కొన్నిచోట్ల సభ్యత్వం కూడా సరిగా లేని వారికి పెద్ద పదవులు ఇచ్చారంటూ బాహాటంగానే తమ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్లకు న్యాయం చేయడంలేదని కొందరు బాధపడుతున్నారు. కొన్ని చోట్ల పదవుల కేటాయింపులు ముగిసిపోగా, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు అధికార పార్టీవైపు చూస్తుండగా , మరికొందరు తిరిగి కాంగ్రెస్ గూటికి వెళ్లాలనే యోచనలో ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.మరోపక్క కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ వీడిన వారిని, బిజెపిలో అసంతృప్తితో ఉన్న వాళ్లని తిరిగి పార్టీలోకి తీసుకొచ్చేందుకు గట్టి ప్రయత్నాలు చేపడుతోంది. ఇందులో భాగంగా మాజి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్న చండూరు మాజి సర్పంచ్ కోడి గిరిబాబును తిరిగి కాంగ్రెస్‌లోకి తీసురావడంలో పార్టీ పెద్దలు సఫలీకృతం అయ్యారు.కాంగ్రెస్ పార్టీలోకి మరింతగా వలసలు పెరిగే అవకాశం ఉన్నట్లుగా కూడా తెలుస్తోంది.

# యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి హుండీ లెక్కింపు





**-శ్రీస్వామి వారి 19 రోజుల హుండీ రూ.2,28,25,714**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి హుండీ ఆదాయాన్ని మంగళవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు లెక్కించారు. 19 రోజుల హుండీ ఆదాయం రూ.2,28,25,714 (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల పద్నాలుగు రూపాయలు) వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి మాట్లాడుతూ .. వచ్చిన హుండీ ఆదాయంలో మిశ్రమ బంగారం 95 గ్రాములు, మిశ్రమ వెండి 3.7 కేజీలు సమకూరగా విదేశీ రూపాయలు అయిన అమెరికా డాలర్లు -657, ఆస్ట్రేలియా డాలర్స్ 15, కెనడా డాలర్స్ 15, సింగపూర్ డాలర్స్ 12 ,యూఏఈ ధీనార్ 40, మలేషియా రింగిట్స్ 57, ఒమన్ బూసా 400, బహరైన్ ధినార్ 10, ఇంగ్లాండ్ డాలర్స్ 10, కతార్ 20, యూరోస్ 20లు సమకూరినట్లు వెల్లడించారు.

# కాంట్రాక్టర్లు కంకర పరిచారు ... ఆర్అండ్‌బి అధికారులు బీటీ మరిచారు



**మర్రిగూడ, మే 30 ప్రభాతవార్త :** మర్రిగూడ - మాల్ రోడ్డుపై కాంట్రాక్టర్ కంకర పరిచినప్పటికీ నల్లగొండ ఆర్అండ్‌బి అధికారులు నిద్రావస్థలో ఉండి బీటీ రోడ్డును వేయడం మరిచారు. గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన మర్రిగూడ - మాల్ రోడ్డు పనులు పూర్తిగా చేపట్టకపోవడంతో ప్రయాణీకులు అవస్థలకు గురవుతున్నారు. దుమ్ము, ధూళి వెరసి కంకర రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు సుమారు 200 మంది ప్రయాణ్యకులు ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేక ఉన్నాయి. సుమారు డజను మందికి పైగా మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఈ రహదారి గుండా కనీసం నెలకు 20-30 సార్లు ప్రయాణించడం గమనార్హం. అయినప్పటికీ ప్రభాకర్‌రెడ్డి చెవిన పేను కూడా కుక్కడం లేదని ప్రయాణీకులు శాపనార్థాలు పెడుతున్నారు. నల్లగొండ ఆర్అ ండ్‌బి అధికారులు ఆరు నెలల క్రితమే ప్రారంభిస్తామన్న పనులు నేటికీ ప్రారంభించకుండా జాప్యం చేయడం వెనక కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు లొంగిపోయారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ విఫలమయ్యాడని మాల్ - మర్రిగూడ పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నల్లగొండ ఆర్అ ండ్‌బి అధికారులు ఈఈ, ఎస్ఈలు, కా ంట్రాక్టర్లు గత మూడు నెలల క్రితమే ప్రారంభిస్తామన్న పనులు ఇంత వరకు కూడా ప్రారంభించకపోవడంలో ఆంతర్యమేమిటని పలు ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. 1.4 కిలోమీటర్ల దూరం కాంట్రాక్టర్లు కంకర వేయగా ఆర్అండ్‌బి అధికారులు బీటీ వేయడం మరిచారంటూ తీ వ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జూన్ మొదటి వారంలో పనులు ప్రారంభించకపోతే ఆందోళనలు, ధర్నాలు చేపట్టి రహదారిని స్తంభింపజేస్తామని నల్లగొండ ఆర్అ ండ్‌బి అధికారులను హెచ్చరించారు.

# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



**నడిగూడెం, మే 30 ప్రభాతవార్త :** జూన్ 2 నుండి నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పంచాయితీరాజ్ శాఖ అధికారులు కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేయాలన్నారు. అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 4న సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి




**- సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధనుంజయనాయుడు**

**నేరేడుచర్లటౌన్ మే 30 ప్రభాతవార్త :** జూన్ 4న జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరగనున్న సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. ఆయన మంగళవారం బహిరంగసభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా కే ంద్రాన్ని, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పాలకులు ప్రజా సమస్యలు విస్మరించారని, రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలలో 10లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 కోడ్‌లుగా వర్గీకరించిందని, తక్షణమే పాత చట్టాలను కొనసాగించే విధంగా జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. 8గంటల పనివిధానాన్ని కొనసాగించాలని, ఆహార, ఎరువుల, పెట్రోల్ సబ్సిడిని అమలు చేయాలని, లీటర్ పెట్రోల్ రూ.50లు, లీటర్ డీజిల్ రూ.40, వంట గ్యాస్ సిలిండర్ రూ.500లకు అందజేయాలని కోరారు. రైతులకు స్వామినాథన్ కమీషన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు బీమా సౌకర్యం కల్పించి కౌలు రైతులకు భద్రత, భరోసా కల్పించాలని కోరారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ సిపిఐ కా ర్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎల్లబోయిన వెంకన్న, కత్తి మట్టారెడ్డి, నరేందర్‌రెడ్డి, మల్లెపూల శ్రీను, కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం

**-కర్ణాటక మంత్రి తెలంగాణ ఇంచార్జ్ బోసు రాజు**



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి నుండి బలంగా ఉందని నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కర్ణాటక మంత్రి ఏఐసీసీ సెక్రటరి తెలంగాణ ఇంచార్జ్ బోసు రాజు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బెంగుళూరుకు వెళ్ళిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న రాజకీయాలపై ఆరా తీసి కేసిఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలంగాణ ఇచ్చిన పార్టీ నాయకురాలుగా సోనియాగాంధీ పట్ల అభిమానం కాంగ్రెస్ పట్ల ముగ్గు ప్రజల్లో ఉందని అన్నారు. ఈ సారి అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. కర్ణాటకలో ఏ విధంగా జారీ మెజార్టీతో కాంగ్రెస్ అధికారులకు వచ్చిందో అదేవిధంగా ఊహించని విధంగా పార్టీ అధికారంలోకి రానుందని అన్నారని అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి



**ప్రభాతవార్త - సూర్యాపేట**

జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో అధికారులు, ప్రజలను భాగస్వామ్యం చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. నిర్ణయించిన షెడ్యూల్‌ను పాటిస్తూ ఉత్సవాలను చేపట్టాలన్నారు. ప్రగతిని చాటేలా వేడుకలు నిర్వహించాలన్నారు. రోజు వారీ నిర్వహించే కార్య క్రమాలపై కలెక్టర్ అధికారులకు సూచనలిచ్చారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ప్రత్యేక అధికారి సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మతల్లి మహోత్సవంకు విరాళం అందజేత: హరిశంకర్‌గౌడ్

**ఆలేరు, మే 30, (ప్రభాతవార్త):**
ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక గ్రామంలో జరుగుతున్న శ్రీ కంఠమహేశ్వరస్వామి, ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ విరాళంను బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ మంగళవారం రోజున అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువా మెమోటంతో ఘనంగా సత్కరించారు. అనంతరం శంకర్‌గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ ఉత్సవాలు గ్రామీణ సంస్కృతి,





సంప్రదాయాలను పెంపొందించటమే కాకుండా, గ్రామాల్లోని ప్రజలు అందరూ కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి జీవించేందుకు గ్రామీణ పండుగల దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్రగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బైరి రమేస్‌గౌడ్, బైరి పాపారాజు, సభ్యులు మిటపల్లిపాండు, నల్లగోని బాలరాంగౌడ్, బైరి కాలి, అబ్బగోని సుధాకర్‌గౌడ్, వీరరఘు, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కుమ్మరిండ్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

**వేద మంత్రాలు హోమాలతో పూజలు ప్రారంభం**





పెన్‌పహాడ్, మే 30, ప్రభాతవార్త: మండలంలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్రస్వామి దుర్గామహేశ్వర దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ట మూడు రోజుల మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా నిర్మించిన యాగ శాలలో శ్రీమాన్ బొర్రా వాసుదేవ చార్యులు, బ్రహ్మశ్రీ ఇరువంటి రామయ్య, బ్రహ్మ శ్రీ ఇరువంటి సత్యనారాయణ శర్మ, హరిప్రసాద్ శర్మ, నరేందర్ శర్మ బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ అష్టకలశ స్నపన, అగ్ని స్నపన, అగ్ని మదనం, వివిధ హోమాలను దంపతుల చేత నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్ర వేళలో కూడా పూజలు నిర్వహించనున్నట్లు పురోహితులు తెలిపారు. గ్రామంలో బందువులు మిత్రుల రాకతో పండుగ వాతావరణం నెలకొన్నది ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త, సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు బందువులు మిత్రులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రభంజనం

**ఆలేరు, మే 30, (ప్రభాతవార్త):**
తెలంగాణ గురుకులాలలో 2023/24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఆలేరుకు చెందిన 22 మంది బాలబాలికలు ప్రవేశ పరీక్షలో విజయం సాధించి తమ సత్తా చాటుకున్నారు. స్థానిక విజన్ వివేకానంద గురుకుల ప్రవేశ పరీక్ష శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన 28 మంది బాలబాలికలలో 22 మందికి 5వ తరగతిలో ప్రవేశం లభించింది విజయం సాధించిన వారిలో కుంతావత్ నక్షత్ర, కేతావత్ గ్రీష్మ, కూళ్ల సాత్విక, పేరపు మాన్సి, కూళ్ల మణికుమార్, గణగాని వినయ్‌గౌడ్, గణగాని సాయివరుణ్, భరద్వాజ్, మన్విత్, శివతేజ, కె. వెంకటేష్, కంఠ, హర్షవర్ధన్, వి. బార్గవరామ్, శివమణి, అల్తాఫ్ అహ్మద్ తదితర విద్యార్థులు ప్రవేశ పరీక్షలో విజయం సాధించారు. శిక్షణ సంస్థ నిర్వాహకులు కుంతావత్ కమాలాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు వీఆర్ కళాశాల ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందిస్తూ గత ఏడు సంవత్సరాలుగా తమ వద్ద ప్రవేశ పరీక్షలకు 210 మంది శిక్షణ పొందగా 183 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంతో ప్రతిభను కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు కమలాకర్‌తో పాటు వీఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాళం అయ్యప్ప శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్ఐని సన్మానించి పాత్రికేయులు

**పెన్‌పహాడ్, మే 30, (ప్రభాతవార్త):**



స్థానిక ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ సోమవారం వెలుబడిన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కేతేపల్లి మండలానికి బదిలీ కాగా మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ తాను 25 నెలలుగా మండలంలో విధులు నిర్వహిస్తూ వచ్చానని మండల ప్రజలు, పాత్రికేయ మిత్రులు తనతో స్నేహ బావంతో మెలిగారని అన్నారు. తనను సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వగ్గు సోమయ్య, గౌరవ అధ్యక్షులు దనియాకుల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లారావు, చట్టు వెంకటేశ్వర్లు, విలేకర్లు సంజయ్, నాగయ్య, వీరస్వామి, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**పెన్‌పహాడ్, మే 30, (ప్రభాతవార్త):**
కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు చట్టాలుగా క్రోడీకరించి కార్మికుల హక్కులను కాలరాస్తోందని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ క్రిష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారం రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ బృతి కల్పిస్తానని ప్రజలను మోసం చేశాడని మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా అని కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ నిరుద్యోగ సమస్య పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంస్థలాలన్ని బడా పెట్టుబడుదారులకు తాకట్టు పెట్టిందని తెలిపారు. మోడీ అధికారంలోకి




వచ్చాన సామాన్య ప్రజల పైన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి అనేక బారాలు మోపిందని అన్నారు. కార్మికులు కన్నెర్ర చేస్తే బీజేపీ ప్రభుత్వం గద్ద దింపడం ఖాయమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అమాలి సంఘం అధ్యక్షులు కోట సైదులు, ఒగ్గు నాగయ్య, జానయ్య, శంకర్, కత్తి ఉపేందర్, బక్కయ్య, ఎస్‌కే సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్య పరిరక్షణ అందరి భాద్యత


**పెన్‌పహాడ్, మే 30, (ప్రభాతవార్త):**
నేల ఆరోగ్య పరిరక్షణ అందరి భాద్యత అని శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్ర గడ్డిపల్లి మృతిక శాస్త్ర వేత్త కిరణ్ అన్నారు. శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నేల ఆరోగ్య పరిరక్షణ పర్యావరణకు



మేలు అనే అవగాహన కార్యక్రమం మూడో వారం నుండి జూన్ 5 వరకు నిర్వహించనట్లు కెవికే గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త ఏ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో మట్టి నమూనా సేకరించే విధానం వాటి ఫలితాల ఆదారంగా ఎరువుల వినియోగం గురించి తెలిపారు. అనంతరం మట్టి నమూనా సేకరించే విధానాన్ని రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ కూరగాయాల పంటల యొక్క యజమాన్య పద్దతులపై రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కే. వెంకన్న, పి. చంద్రశేఖర్, కే. కోటయ్య, కే ఎల్లయ్య, వై సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**పెన్‌పహాడ్, మే 30, (ప్రభాతవార్త):**
ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టి యువకుడు మృతి చెందగా ముగ్గురికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని వైన్ షాప్ సమీపంలోని మూలమలుపు వద్ద ప్రదాన రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జానారెడ్డి నగర్ గ్రామంలో తుల్జ్ బవాని పండు నిర్వహించెందుకు గ్రామానికి చెందిన అంగోతు అజయ్(18) బూక్యా చంప్లా, బూక్యా గోపాల్, బూక్యా వరణ్‌తో కలిసి పండుగకు యాటలు తీసుకురావడానికి ఈ నెంబర్ గల టీఎస్ 29 టీ 4414 ఆటోపై గూడెపు కుంట తాండకు వెళ్తుండగా ఈ ఆటోను డ్రైవర్ దరావత్ హుస్సేన్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడంతో మండల కేంద్రం శివారులోని మూల మలుపు వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టగా అజయ్ తలకు బలమైన గాయాలు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి గాయాలయ్యాయి. చికిత్స



నిమిత్తం 108 ద్వారా సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా అజయ్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుండడం విషేషం మృతుని తల్లి నాగమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో కళ్యాణ బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ క్రైం, మే 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాయంలో ఈనెల 25 నుండి నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి మంగళ శాసనములతో ఏర్పాటు చేసిన శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దైవ సన్నిదిలో తనవంతుగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూన్ 1న అలయ ప్రాంగణంలో పండితులతో నిర్వహించే సుదర్శన హోమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి కృపకు



పాత్రులు కావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి,బిఎల్‌అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సమావేశం

త్రిపురారం,30మే,ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వచ్చేనెల 2నుండి నిర్వహించనున్న కార్యక్రమాలపై ఈ నెల 31న ఉదయం 11గంటలకు మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ తెలిపారు. మంగళవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో వివిదశాఖల అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయితి కార్యదర్శులకు దశాబ్ది ఉత్సవాల కార్యాచరణ ప్రణాళికపై దశదిశా నిర్థేశించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమె వెంట ఎంపివో దుపాటి భిక్షం రాజు , కార్యాలయ పర్యవేక్షకులు వాసంశెట్టి సత్యప్రభ, కలకొండ శివ తదితరులు ఉన్నారు.

# చినరాములు కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ క్రైం, మే 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎలక్ట్రిసిటీ ఉద్యోగి, ఎస్‌సి ఉద్యోగు సంక్షేమ సంఘం నాయకులు ఏర్పుల జనార్ధన్ తండ్రి ఏర్పుల చిన్నరాములు(70) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ నాయకులు అయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పితృశోకంతో ఉన్న ఏర్పుల జనార్థన్‌కు ధైర్యం చెప్పి ఓదార్చారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాద్గుల శ్రీనివాస్, కొత్తపల్లి బాబురావు, ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య, గుడిపాటి శ్రీరాములు, వెంకటరత్నం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్‌యార్డ్‌నుతరలించాలని..సిపిఎం అధ్వర్యంలో ధర్నా

మిర్యాలగూడ రూరల్, మే 30 ప్రభాతవార్త

పట్టణంలోని కాలనీల మధ్య ఉన్న డంపింగ్‌యార్డును వెంటనే తరలించాలని సిపిఎం అధ్వర్యంలో మంగళవారం డంపింగ్‌యార్డ్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని కాలనీల మధ్య డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేయడంతో కాలనీ ప్రజలు దుర్వాసన, చెత్తచెదారాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణానికి దూరంగా ఉండాల్సిన డంపింగ్‌యార్డ్ పట్టణంలో ఏర్పాటు చేయడంతో ప్రజలు పలు ఇబ్బందులుపడుతున్నారన్నారు. వ్యర్థాలు అన్ని నిలన్వ చేయడంతో దోమలు, ఈగలు స్వైర్యం చేస్తున్నాయని, వాటి మూలంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. డంపింగ్‌యార్డ్ ఉండడంతో ప్రజలతో పాటు పర్యావరణాన్ని కూడా నష్టం కలుగుతుందని, తక్షణమే డంపింగ్‌యార్డ్‌ను తరలించాలని, లేని పక్షంలో ప్రజలు ఉద్యమాలు చేస్తారన్నారు. అనంతరం అర్డీఓ కార్యాలయంలోని డిఎఓ రాధకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం



రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్, జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పరుశురాములు, అంజద్, పాపారావు, ఫాతిమాబేగం, గోవర్థన, బాబునాయక్, గోవింద్‌రెడ్డి, వాడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్వర భారతి 24వ వార్షిక సభ నిర్వహించడం అభినందనీయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆర్థిక వ్యవహారాలతో కూడిన స్వర భారతి మ్యాక్స్‌ను మూడు దశాబ్దాలుగా విజయవంతంగా నడిపిస్తున్న మహిళలందరికీ తుర్కపల్లి మండల తహసిల్దార్ బ్రహ్మ్య అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక జెఎం ఫంక్షన్ హాల్‌లో పిలుపు ప్రమోట్ చేసిన స్వర భారతి మ్యాక్స్ యొక్క 24వ వార్షిక మహాసబలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని నిజాయితీ పట్టుదలతో ముందుకు తీసుకెళ్తున్న పిలుపు సంస్థను ఆయన కొనియాడారు. స్వరభారతి అధ్యక్షురాలు మాట్లాడుతూ.. స్వర భారతి తన కార్యక్రమాలను 15 గ్రామాలలో 166 బృందాలను ఏర్పరిచి 2089 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరి మొత్తం పొదుపులు రూ.నాలుగు కోట్ల 73 లక్షల పంతొమ్మిది వేలు కలిగి ఉన్నారని, ఈ డబ్బులను అప్పుల ద్వారా రొటేషన్ చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సభలో స్థానిక మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి పాల్గొని చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర పంటలకు అవసరమైన విత్తనాలను వ్యవసాయ శాఖ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, సిహెచ్‌ఓ రాజయ్య పాలొగని పిలుపు



చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వర భారతి మ్యాక్స్‌ని ప్రోత్సహించిన ఎం.జనార్థన్, పిలుపు సమస్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, స్వర భారతి మేనేజర్ లక్ష్మి, పిలుపు సంస్థ సిబ్బంది కృష్ణ, మంగమ్మ, కరుణాకర్, స్వర భారతి బుక్కిపరులు, 200 మంది స్వర భారతి సభ్యులు పాల్గొన్నారు. సభలో పాల్గొన్నవారందరికీ రాగిజావ, జొన్న రొట్టే, కొర్ర కిచిడిన ఆహారంగా అందించారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత: మాజీ ఎమ్మెల్యే

ఆలేరు, మే 30, ప్రభాతవార్త:



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం స్తానిక మున్సిపల్ పరిధిలో జరిగే శ్రీ కనకదుర్గ దేవి 8వ వార్షికోత్సవం ఉత్సవాలు పాల్గొని సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మహిళలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ అమ్మవారి జ్ఞాపికను మాజీ ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మాజీ పట్టణ అద్యక్షులు మొరిగాడి వెంకటేష్, పుట్ట పవన్, తునికి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన చాడ నర్సింహా అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య అతని భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండారు నర్సింహారెడ్డి, యువజన నాయకులు ఎలిమినేటి సంతోష్‌కుమార్, బోగారం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

జూన్ 2 నుండి నిర్వహించే తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల నిర్వహణపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య అధికారి మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని అధికారులు, అడ్డగూడూరు, గుండాల, మండలాల అధికారులు పాల్గొన్నారు. మండల ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, స్థానిక ఎంపీడీవో బీ.యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బీర్ల

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామముకు చెందిన కేవుల తండాలో గ్రామదేవతలైన ఎల్లమ్మ, దుర్గమ్మ దేవతలకు ప్రత్యేక పూజలను ఆలేరు కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య నిర్వహించారు. తండావాసులు ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల మాట్లాడుతూ.. గ్రామ దేవతల దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సవంతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆనందోత్సవంతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధనవాత్ శంకర్ నాయక్, గూడపాటి మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు మోహన్‌బాబు, ప్రతిభా రాజేష్, సర్పంచ్ బిచ్చు నాయక్, మహిపాల్ రెడ్డి, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు 53 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**తిప్పర్తి, మే30, ప్రభాతవార్త:**
బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల అన్ని రంగాల కార్మికులు ప్రజానీకంపై తీవ్ర ప్రభావం పడుతుందని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి గణేష్ మాట్లాడుతూ మతోన్మాద చర్యల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురైందని కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో విభజించి పాలించనే రకంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని కార్మికులకు రోజుకు కనీస వేతనం రూ. 178లు నిర్ణయించిందని, 8గంటల పనిని 12 గంటలకు పెంచిందని, కార్మిక చట్టాలను మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్స్‌ను తెచ్చిందని ఈ రకంగా కార్మిక వర్గంపై దాడికి పాల్పడిందని అన్నారు. రూ. 460లు ఉన్న గ్యాస్ బండ రూ. 1260కు పెంచిందని, నిత్యావసర సరుకులు ధరలు ఎన్నో రేట్లు పెరిగాయని, కార్మికులకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు చేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్ చేస్తుందని, స్కీం వర్కర్లపై దాడి చేస్తుందని ఆశా అంగన్‌వాడీ వివోఏలు గ్రామ పంచాయితీ మధ్యాహ్న భోజన కార్మికులు హమాలీలు భవన నిర్మాణ కార్మికులు తదితర సంఘటిత అసంఘటిత రంగాలపై బిజెపి ప్రభుత్వం విచ్చలవిడి దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా సమైక్యంగా కార్మిక వర్గం మొత్తం పోరాటాలకు సిద్ధం కావాలని రాబోయే సాధారణ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల కార్మికులు రోజురోజుకు నిరుపేదలుగా మారుతున్నారని స్కీం వర్కర్లను, ప్రైవేటీకరించాలని ఇప్పటికే ప్రభుత్వం పూనుకుందని ఆయన విమర్శించారు. రాబోయే కాలంలో విస్తృతంగా వివోఏ మధ్యాహ్నం భోజనం గ్రామపంచాయితీ కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికుల, అంగన్వాడీ ఆశాలపై సమస్యల పైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మంత్రాల మంగమ్మ, లెంకల వసంత, కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, నరాల వెంకన్న, నాగరాజు, రూమన రమణ, స్రవంతి, సంధ్య సామ్రాజ్యం సునీత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా బిజెపి పార్టీ

**శాలిగౌరారం 30 ప్రభాతవార్త**



కార్యకర్తలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. మండల పరిధిలోని గురజాల గ్రామానికి చెందిన బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు నరసింహ సోదరి గూని సైదమ్మ ఇటీవల మరణించగా మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షుడు జమ్ము రమేష్, యాదగిరి, నాగరాజు, వినోద్, నరసింహ, అంజయ్య, సయ్యద్, అమరేందర్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**నాగారం 30 ప్రభాతవార్త**



సమాజంలో ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ షాహిన్ బేగం అన్నారు. మంగళవారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకోని మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక మంది సమాజంలో నైతిక పౌర హక్కులను పొందలేకపోతున్నారని అన్నారు. పౌరులు తమ హక్కులను తెలుసుకోకపోవడం వలన సమాజంలో అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రాములు, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, పంచాయతీ సెక్రటరీ అరుణ్, గ్రామస్తులు యాదగిరి, నగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పట్ల వివక్షత చూపరాదు

**తిరుమలగిరి 30 ప్రభాతవార్త**
బాలికల పట్ల వివక్షత చూపరాదని అబ్బాయి అమ్మాయి సమానమేనని సమాజంలో అందరూ ఒకటేనని ఆడ మగ బేధం చూపరాదని ఆడపిల్లలను తక్కువగా చూడరాదని కమ్యూనిటీ హెల్త్ అధికారి బిచ్చునాయక్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండలంలోని మాలిపురం గ్రామంలో మార్పు సొసైటీ అధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్, దళిత ఉమెన్స్ కలెక్టివ్ వారి సహకారంతో లింగ వివిక్షత బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల మీద అసమానత ఆత్యాచారాల వ్యవహారాలు రుద్ద రాదని సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు తగదని బాలికల హక్కుల కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులో బాలికలకు పెండ్లీళ్లు చేయవద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాలికల కమిటీని అధ్యక్షురాలుగా పావని, ఉపాధ్యక్షురాలుగా రాష్మీల, పూజిత, కార్యదర్శి నాగేశ్వరి, కోశాధికారి మహేశ్వరిలతో వేసినట్లు తెలిపారు. బాలికలు ఆరోగ్య సూత్రాలు



అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ అందించిన శానిటరీ నాప్కిన్స్‌ను అందజేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యలు విప్లవ్‌కుమార్, సూపర్‌వైజర్లు స్వరూపకుమారి, రామచంద్రు, ఏఎన్ఎం లలిత, అంగనివాడీ కార్యకర్తలు పద్మ, చంద్రకళ, నస్రీన్, ఆశా కార్యకర్తలు చైతన్య, రజిత, స్వరూప, కలమ్మ, మెప్మా ఆర్పీ విమల, ఐకెపి శారద తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**తిరుమలగిరి 30 ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా కాపాడడం కోసం చల్లని మజ్జిగ ప్యాకెట్లను దాత లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మణ్ పుట్టినరోజు సందర్భంగా అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దాత తిపిరిశెట్టి లక్ష్మణ్, లయన్స్ క్లబ్ కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, కృష్ణమాచారి, వెంకటేశ్వర్లు, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆలేరు, మే 30, ప్రభాతవార్త:**
ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలో ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలేరు ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బి. హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023/24 విద్యా సంవత్సరానికి గాను మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభించినట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 17 నుంచి జూన్ 6వ తేదీ వరకు దరఖాస్తులు కొనసాగుతాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులు ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు తమ ఒరిజినల్ ధ్రువప్రతాలు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసుకోవాలని వివరాల కోసం సెల్ నెంబర్ 9866843920 సంప్రదించాలని కోరారు.



# మహిళా రేజర్లపై అక్రమ అరెస్టులను దాడిని ఖండించాలి

**ఆలేరు, మే 30, ప్రభాతవార్త:**




శాంతియుతంగా మహిళా రేజర్లు నిరసన చేస్తున్న వారినీ అడ్డుకొని ప్రాథమిక హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఎం ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా రేజర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయపోరాటం చేస్తున్న మహిలా రేజర్ల పై అమానుషంగా దాడి చేసి అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. లైంగిక దోపిడికీ పాల్పడిన ఎంపీ బ్రీజ్ భూషన్‌ను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ కార్యదర్శి యూక్కిరి సహాదేవ్, శికిలం కుమారస్వామి, యిక్కిరి శ్రీనివాస్, ఎలగందుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన యువ నేత కృషి

నార్కట్‌పల్లి, మే 30 ప్రభాతవార్త

విద్యతోనే భవిత అనే నినాదంతో తనకు తోచినంతవరకు విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి సహాయ సహకారాలను అందజేస్తున్నారు యువ నేత రమేశ్ గౌడ్. వివరాలలోకి వెళ్ళగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవలి ప్రకటించిన గురుకుల ఫలితాల్లో సత్తాచాటిన యల్లారరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒరుగంటి మని తన తాత వద్ద ఉండి ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. కాగా గురుకుల విద్య పట్ల ఆసక్తి ఉండడంతో పాటు అక్కడ చదువుకున్న వారు ఉన్నత శిఖరాలకు చేరగలరని నమ్మిన రమేశ్ మని అప్లికేషన్ ఫీజు నుండి ఎగ్జామ్ సెంటర్ చేరుకుని పరీక్ష వ్రాయడం,



ఫలితాలను చూడడం వరకు అన్ని ఖర్చులు తానే దగ్గరు ండి చూసుకున్నారు. మని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్నత చదువులకు ఆర్థికంగా దోహదపడతానని తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు రమేశ్‌ను అభినందించారు.

# అశోక్ లేలాండ్ , టాటా ఏసిఈ వాహనాలు ఢీ

## ... పలువురు కూలీలకు గాయాలు

దేవరకొండ,30మే,ప్రభాతవార్త:

మండలంలోని కాచారం గ్రామానికి చెందిన 20మంది మహిళా కూలీలు మంగళవారం ఉదయం అశోక్ లేలాండ్ వాహనంలో డిండి మండలం శాంతిగూడెం గ్రామానికి మిర్చి తోటలకు పనికి వెళ్లి వస్తున్న తరుణంలో కొమ్మేపల్లి గ్రామ శివారులో బండలదేవి వద్ద మధ్యాహ్నం ఎదురుగా ఖాళీగా వచ్చిన టాటాఏసిఈ వాహనం ఢీ కొట్టడంతో కాచారం గ్రామానికి చెందిన మహిళ కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. నోముల వెంకటమ్మ అనే మహిళా కూలీకి కాలువిరగటంతోపాటు పలువురికి తీవ్రగాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం బంధువులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. టాటా ఎసీఈ వాహన డ్రైవర్‌కు తీవ్రగాయాలు కావడంతో అత్యవసర వైద్యం నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. ప్రమాదానికి గురైన కూలీలను పరామర్శించిన



జెడ్పీటిసి సలహాదారుడు, వైస్ ఎంపిపి:ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా కూలీలను దేవరకొండ జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌లు పరామర్శించారు. వారు త్వరగా కోలుకునేవిదంగా మెరుగైన వైద్యం అందించాలని వారు వైద్యులను కోరారు.

## సిపిఐ ప్రజాగర్జనకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలి

చింతలపాలెం మే 30 ప్రభాతవార్త

సిపిఐ ప్రజా గర్జనకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచి ్చ విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు, రాష్ట్ర మహిళ

సమాఖ్య అధ్యక్షురాలు సృజన కోరారు. మంగళవారం మండలకేంద్రంలో మే 30వ తేదిన మండల కౌన్సిల్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 4న కొత్తగూడెం జిల్లాకేంద్రంలో జరగనున్న బ హిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్ రిలీజ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ ్యతిరేక విధానాలను ఎండగట్టడంతోపాటు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 4న కొత్తగూడెం జిల్లాకేం ద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీఎత్తున లక్షలాది మందితో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార ్యక్రమంలో ఉస్తేల



నారాయణరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ ్యలు చింతిరాల రవి, సిపిఐ మండల కార్యదర్శి చిత్తలూరి వీరబాబు, భూక్య రామారావు, తోకల సైదులు, కొంగరెడ్డి వెంకటరెడ్డి, మదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, ప్రభాతవార్త. మే 30:



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ మాతృమూర్తి రావుల అకుమంచమ్మ మృతి చెందడంతో మంగళవారం పార్థీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, మండల పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట కుందూరు రాజేందర్‌రెడ్డి, గుండెబోయిన నాగేష్, సంద్రాల వెంకటయ్య, సర్ధార్‌నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అలాయ్ బాలాయ్ కార్యక్రమానికి ఆహ్వానం: జిట్టా

భువనగిరి ప్రభాతవార్త:



జూన్ 4న తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో బెల్లి లలిత ప్రాంగణం భువనగిరిలో నిర్వహించే అలాయి బాలయి కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులను, ఉద్యమకారులను, మేధావులను, విద్యావంతులను ఆహ్వానించినట్లు తెలిపారు. హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్, ప్రజా యుద్ద నౌక గద్దర్ మాజీ ఎంపీలు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, జేఏసీ నాయకులు పిడమర్తి రవి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, పటోళ్ల శ్యామ్ గౌడ్, చింతల లక్ష్మీనారాయణ, సోమవారం శంకర్, రక్తం శ్రీనివాస్, కడెం సాయిలు, పాశం శంకర్‌రెడ్డి, వంగూరి స్వామి, పల్లా భాస్కర్‌రెడ్డి, సతీష్ నాయక్, ప్రశాంత్, అజయ్‌లు ఆహ్వానించారు.

## ప్రజలంతా తమ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

వలిగొండ, ప్రభాతవార్త ::



ప్రతి ఒక్కరూ తమ హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ గణేష్‌నాయక్ సూచించారు. మంగళవారం పౌరహక్కుల దినోత్సవానికి మండలంలోని టేకులసోమారం గ్రామంలో సర్పంచ్ చేకూరి భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. ప్రజలంతా కులాల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని కులం పేరుతో దూశించడం నేరమని అన్నారు. ఎస్సై పెండాల ప్రభాకర్ మాట్లాడుతూ .. ప్రజలు ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలపై జరుగుతున్న దాడులపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలనిస ఊచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెగూరి భారతమ్మ, గోపాల్, మారయ్య, సైదులు, మల్లేశం, సురేష్, పంచాయతీ కార్యదర్శి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను హరిగోస పెడుతున్న అకాల వర్షాలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఈ సంవత్సరం రబిలో రైతులను అకాల వర్షాలు హరిగోస పెడుతున్నాయి. వరుసగా ముందస్తు అకాల వర్షాల రాకతో రైతులు అగమ్య గోచరానికి గురవుతూ వ్యవసాయం నష్టాల పాలువుతందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సకాలంలో లారీల రవాణా కొరతతో, మిల్లర్ల ఆలసత్వంతో కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం తడిసి ముద్ద అవుతూ రైతులను అగాధంలోకి నెట్టివేశాయి. మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ఇప్పటికే సగం నష్టానికి గురయ్యామని రైతులు సతమతమవుతుంటే వరుస అకాల వర్షాలు మరింత రైతాంగాన్ని దెబ్బ తీసాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన దీటి లక్ష్మి నర్సు సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో, అన్నెపర్తి యాదమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు జిల్లా పరిషత్ ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖలీల్ ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతుల కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేల చొప్పున రూ.10 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం

## ఒకరికి గాయాలు

వేములపల్లి, మే 30 ప్రభాతవార్త




ప్రమాదవశాత్తూ ద్వి చక్ర వాహనం వెనుకనుంచి లారీ ఢీకొనడంతో ఒకిరికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లాకు చెందిన మోహన్ రమేష్‌లు నల్లగొండవైపు నుంచి మిర్యాలగూడ వెళుతుండగా శెట్టిపాలెం సమీపంలో ఆదిత్య రైస్ మిల్లు సమీపంలో ఎరువుల లోడుతో శెట్టిపాలెం గ్రామంలోకి వెళుతున్న లారీని ద్విచక్రవాహనం వెనుకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న రమేష్‌కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు వేములపల్లి ఎస్ఐ ఎన్.శ్రీను తెలిపారు.

# మృతుని కుటుంబానికి భోజన సదుపాయం

మాడ్గులపల్లి, మే 30 ప్రభాతవార్త



పాములపాడు గ్రామానికి చెందిన ఏర్పుల చినరాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. మంగళవారం నిర్వహించిన చినరాములు అంతిమ సంస్కారాలకు విచ్చేసిన బంధుమిత్రులకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. స్థానిక నాయకులు భోజన వితరణ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు యాదవ్‌తోపాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశాబ్ది వేడుకలను విజయవంతం చేయాలి

దేవరకొండ,30మే,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపిపి నల్లగాసు జాను యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2 నుండి 22 తేదీవరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వం సూచించిన విదంగా ప్రతిరోజు సంబందిత కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం అయ్యేలా చూడాలని ఆయన సూచించారు.సమావేశంలో రైతు బంధు కమిటి చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, ఎంపిడివో ఆర్‌కె.శర్మ,తహసీల్దార్ రాజు, మండల సమాఖ్య ఏపిఎం యాదయ్య, మండల స్థాయి అధికారులు ,సర్పంచులు, ఎంపిటిసిలు , పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి,మే 30 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి కొండమల్లేపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెల్లిపాకల గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకటేశ్ హైద్రాబాద్‌లో ఓ ప్రైవేటు ఫైనాన్స్ ఆఫీసులో పనిచేస్తున్నాడు. రెండు రోజులకోసారి హైద్రాబాద్ నుంచి ఇంటికి వస్తుంటాడు. తన పని ముగించుకుని తన స్వగ్రామం పెల్లిపాకలకు బైకు మీద తిరుగు ప్రయాణంలో వస్తుండగా కొండమల్లేపల్లి దగ్గరకు రాగానే పెట్రోల్ బంక్ దగ్గరలో మూలమలుపులో గుర్తు తెలియని వాహనం ఎదురుగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి ఇటీవలే వివాహమైంది. వెంకటేశ్ మృతిచెందడంతో ఇరువురి కుటుంబాలలో విషాధచాయలు అలుముకున్నాయి. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహానికి దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గుర్తుతెలియని వాహనం కోసం వెతుకుతున్నట్లు స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వాసవీమాతకు ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, మే 30 ప్రభాతవార్త



స్థానిక సాగర్‌రోడ్డులోని వాసవీమాత ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వాసవీమాతకు అభిషేకం, హోమం, లలితా, విష్ణు సహస్రనామాలు, లక్ష్మీనారాయణ కళ్యాణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన వ్యాపారి నీలా లక్ష్మయ్య-ప్రేమలత దంపతులు వాసవీమాతకు సుమారు అరకిలో వెండితో చేయించిన దండను ఉచితంగా అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, కామిశెట్టి పాండరయ్య, సోమ జగన్, తోట నర్సింహ, బూర్గు కుమార్, తేరటిపల్లి బుచ్చిరాములు, వీరమళ్ల వెంకటయ్య, తడకమళ్ల వెంకటేశ్వర్లు, బచ్చు శ్రీను, దొడ్డి మధు, పూజారులు నాగార్జున, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వేములపల్లి, మే 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎంఎల్ఏ నల్లమోతు భాస్కర్ తనయుడు యువనేత సిదర్థా నేతృత్వంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని రావులపెంట గ్రామపంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి నంద్యాల శ్రీరామరెడ్డిలు అన్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన చల్లా కిష్టయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిదార్థ మృతుని అంత్యక్రియలకు హాజరైన బంధువులు, కుటుంబ సభ్యులు వందమందికి సరిపడా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ తరి సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు సందెనబోయిన చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు మద్దుల రవి తదితరులు పాల్గొన్నారు.

# చినరాములు కుటుంబానికి పరామర్శ

మాడ్గులపల్లి, మే 30 ప్రభాతవార్త



మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఏర్పుల జనార్ధన్ తండ్రి ఏర్పుల చిన్నరాములు (70) గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ నాయకులు చినరాములు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పితృశోకంతో బాధపడుతున్న ఏర్పుల జనార్ధన్‌ను పరామర్శించి ధైర్యం చెప్పి మృతుని కుటుంబానికి ఎల్లవేళలా సంఘం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో ఎస్సి ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాడుగుల శ్రీనివాస్, కొత్తపల్లి బాబూరావు, కవి, గాయకులు ఉద్యోగులు రావిరాల అంజయ్య, గుడిపాటి శ్రీరాములు, డి.వెంకటరత్నం, పేరపాక కృష్ణ, సామాజిక కార్యకర్త ఏర్పుల వెంకటయ్యతోపాటు గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# దశాబ్ధి వేడుకలను ఘనంగా నిర్వహించాలి



కొండమల్లేపల్లి, మే 30 ప్రభాతవార్త

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపిడిఓ బాలరాజిరెడ్డి, తహశీల్ధార్ మహేందర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పిఎస్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి విధివిధానాలను సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ పండుగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, దళితులు ఎక్కువ సంఖయలో పాల్గొనేలా చూడాలన్నారు. తెలంగాణ అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా పూర్తిచేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ ముగ్గురికి జైలు, జరిమానా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ చీర్ల శ్రీను హెచ్చరించారు. సోమవారం రోజున మద్యం సేవించి వాహనాలు పడుపుతూ పట్టుబడిన 15మందిలో ముగ్గురు వ్యక్తులకు జైలు, ముగ్గురు వ్యక్తులలో ఒకరికి ఒకరోజు జైలు, జరిమానా మరియు మిగిలిన ఇద్దరు వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 15 మందికిగాను రూ. 19,500లు జరిమానా విధించారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్



అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి యువకుడు ఆత్మహత్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట పోలీస్ ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిఖరాజు తండ్రి(22) అనే వ్యక్తి ఆన్లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి అధిక మొత్తంలో డబ్బు పోగొట్టుకొని జీవతంపై విరక్తి చెంది సోమవారం ఉదయం వారి వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, మంగళవారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో చనిపోయాడు. మృతుని తండ్రి శిఖ నగేష్ యొక్క ఫిర్యాదు మేరకు యాదగిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

కేతేపల్లి, మే 30, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలో దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పెరుమాళ్ళ శేఖర్ ఎంపిపి అధ్యక్షతన మండల సర్పంచులు, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రమేష్, దీన్‌దయాల్ మండల పరిషత్ అధకారి ఏ రమేష్, మండల స్థాయి అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులు గ్రామపంచాయితీ కార్యదర్శులు పాల్గొని దశాబ్ది ఉత్సవాలు ఏ విధంగా నిర్వహించాలో చర్చించడం జరిగింది.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఎంపిడిఓకి వినతి పత్రం

కేతేపల్లి, మే 30, ప్రభాతవార్త:



గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రోజున కేతేపల్లి మండలం ఎంపిడిఓకి వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆదిమూల సుధీర్, యూనియన్ మండల అధ్యక్షులు ఏడాకుల కోటయ్య, ప్రధాన కార్యదర్శి గండమల్ల ఆశీర్వాదం, కోశాధికారి మాందాస్ సైదులు మరియు వంటల లింగయ్య, మర్రి జానయ్య, వెంకన్న, సైదులు, శోభ, రమణ, తదితరులు పాల్గొన్నారు. ఎంపిడిఓ ఈ వినతి పత్రాన్ని పై అధికారులకు పంపిస్తామని తెలియజేశారు.

## శాస్త్రోక్తంగా బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమాలు

నార్కట్‌పల్లి, మే 30 ప్రభాతవార్త



మండలంలోని మాద యడవెల్లి సూర్యనగర్ కాలనీలో బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమాలు అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహ్మాచార్యులు, మణికంఠచార్యులు, దేశగురువు సాంబశివరెడ్డిల అర్చకతక్వంలో మంగళవారం జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. నేడు బ్రహ్మముహూర్తంలో బొడ్రాయి ప్రతిషఠ జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమాలలో నాగార్జున నవీన్ శర్మ, గట్టోజు రాచార్యులు, హరిచార్యులు, కాళేవ్వరాచార్యులు, గ్రామస్థులు పైళ్ళ మహేందర్ రెడ్డి, బీరవెల్లి నాగిరెడ్డి, పైళ్ళ మధుసుధన్ రెడ్డి, అచ్చిరెడ్డి, దొండ నరేష్, బీరెల్లి జనార్ధన్ రెడ్డి, భాషబోయిన కిరణ్, ఏళ్ళ భూపతిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాడు నేస్తం అండతో చదువుకు కలిగిన అవకాశం నేడు స్టేట్ ఫస్ట్‌గా నిలిచిన వైనం

నార్కట్‌పల్లి, మే 30 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి సమాజానికి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతుంది. అన్ని సేవలకన్నా ముఖ్యమైన విద్య అనే అవకాశాన్ని ఎంతో మందికి కల్పించడానికి పూర్తి కృషి చేస్తున్నారు సంస్థ అధ్యక్షులు డా॥టి.జి.లింగం గౌడ్. మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన సెమీ ఆర్ఫన్ బి.యమునశ్రీ తండ్రి లేక తల్లి పడే కష్టాలను చూసి ఆమె ఉన్నత విద్య కొరకు నేస్తం సంస్థ చొరవ తీసుకుని ఆమెకు గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించింది. ఎంతో కష్టడి చదివిన యమునశ్రీ నేడు ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి తనకు లభించిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నది. తనకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన నేస్తం సంస్థకు యమునశ్రీ మరియు ఆమె తల్లి కృతజ్ఞతలు తెలిపారు. 1000 మార్కులకు 987 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాన్ని సాధించిన యమునశ్రీని ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజనల్



కోఆర్డినేటర్ ఆఫీసర్ అరుణ కుమారి సంస్థ ఆధ్వర్యంలో ఆమె కార్యాలయంలో అభినందించి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. తను భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, నేస్తం సంస్థ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్ పార్టీలతో అవగాహన కార్యక్రమం

నార్కట్‌పల్లి, మే 30 ప్రభాతవార్త



రెండవ ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా మంగళవారం నార్కట్‌పల్లి తహశిల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల మండలస్థాయి ప్రతినిధులకు అవగాహన నిమిత్తం తహశిల్దార్ సైదులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల తహశిల్దార్ ఓటర్ జాబితాలో సవరణలపై వారికి అవగాహన కల్పించి లోటుపాట్లను సూచించాలని కోరారు. కార్యక్రమంలో అన్ని పొలిటికల్ పార్టీల మండల స్థాయి ప్రతినిధులు, తహశిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులు

నార్కట్‌పల్లి, మే 30 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన తండు కుమార తల్లి తండు సత్తెమ్మ మంగళవారం అనారోగ్యంతో అకాల మరణం చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతురాలి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, అలుగుబెల్లి మధుసుధన్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్‌షాపులను ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారులు

చండూరు,30మే,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్, నల్గొండ టీం సిఐ. డి.మల్లేష్, ఎస్ఐ ఎస్‌కె.గౌస్‌లు మంగళవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. షాపులలో పత్తి, వరి విత్తనాలకు సంబందించిన స్టాక్ రిజిస్టర్లు , బిల్లులు, పిసిలు ఇతర దస్త్రాలను కూలంకశంగా పరిశీలించారు. ఈ తనికీలలో స్టాక్ వివరాలు, ధరల పట్టికను సరిగా రాయనందుకు, పిసిలు సరిగా లేనందుకు శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ జనరల్ మర్చంట్స్, సీడ్స్ , శ్రీమల్లిఖార్జున ఫర్టిలైజర్ సీడ్స్ దుకాణదారులకు నోటీసులు ఇచ్చారు. స్టాక్ వివరాలు, ధరల పట్టిక సరిచేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కె.నిఖిల్, వెంకట్‌రెడ్డి, పిసి విజిలెన్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కోడి గిరిబాబు

చండూరు,30మే,ప్రభాతవార్త:



చండూరు పట్టణ ముఖ్య నాయకుడు, మాజి సర్పంచ్ బిజెపి క్రియాశీలక నేత అయిన కోడి గిరిబాబు మంగళవారం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వెంట మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్, బెల్లంకొండ నాగరాజు, ఖలీల్ , నరసింహ, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రగతిని చాటేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి





మొదటి పేజీ తరువాయి

అధ్యక్షత వహించారు. రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో అణచివేతలు, అవమానాలు గురై అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని అన్నారు. 2001 సంవత్సరంలో అందరి భాగస్వామ్యంతో అహింసా, ప్రజాస్వామ్య పద్దతిలో కే.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అనుగుణంగా పార్లమెంట్ ద్వారా రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. సాధించిన తెలంగాణ రాష్ట్రం 9 సంవత్సరాల కాలంలో కేసీఆర్ అద్భుత పరిపాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో విజయాలు సాధించి మంచి పరిపాలన దక్షుడు విమర్శకుల ప్రశంసలు పొందారని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతాంగానికి విశ్వాసం కలిగించారని, టీఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించామని, తలసరి ఆదాయంలో దేశంలో రాష్ట్రం నెంబర్ 1గా ఉందని తెలిపారు. కాకతీయుల కాలంలో వ్యవసాయ రంగంలో వెలుగొందిన జిల్లా ఉమ్మడి రాష్ట్రంలో 70 సంవత్సరాలుగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, రాష్ట్రం ఏర్పాటు తరువాత వ్యవసాయ రంగంలో ఎక్కువ లాభపడిన జిల్లా నల్గొండ జిల్లా అని తెలిపారు. రాష్ట్రం ఏర్పడక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసిన ఉమ్మడి జిల్లా గత 4 సంవత్సరాలుగా 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందని అన్నారు. తరువాత 9 ఏళ్ళలో అన్ని రంగాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంతో ప్రగతిని సాధించడం జరిగిందని, ఉపాధితో పాటు, ఉద్యోగం, వ్యవసాయం, వైద్యంలో, శాంత్రిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా ఒకటేమిటి అన్ని రంగాలు అభివృద్ధిలో ముందున్నాయని, 2014కు పూర్వ తెలంగాణ, 2014 తరువాత తెలంగాణను కళ్ళకు కట్టినట్లుగా ప్రజలందరికి తెలియజేసే బాధ్యత ప్రజాప్రతినిధులలో పాటు, అధికారులందరిపై ఉందని ఆయన అన్నారు. ఉత్సవాలలో భాగంగా రోజు వారి నిర్వహించే కార్యక్రమంపై మంత్రి పలు సూచనలు చేస్తూ ఉత్సవాలను అధికారులు తమదిగా తీసుకుని నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను, రైతాంగంను, ప్రజలను భాగస్వామ్యం చేయాలని సంబంధిత శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల సమ్మతితో, అందరిని భాగస్వామ్యులను చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని, అన్ని శాఖలు గత 9 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో తయారు చేయాలని, ఈ సమాచారం మొత్తం జూన్ 2 లోపు ప్రజాప్రతినిధులందరికి సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ రైతు దినోత్సవం మొదలుకొని జూన్ 22న నిర్వహించే అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని, తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులను, సత్కరించాలని, తెలంగాణ గిరిజన ఉత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గిరిజనులను పిలిచి కార్యక్రమాలు నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహించాలని అన్నారు. తెలంగాణ మంచినీళ్ళ పండుగ సందర్భంగా అన్ని వాటర్ ట్యాంకుల వద్ద గతంలో నీటి కోసం మహిళలు పడిన ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితిపై నాడు – నేడు ఫోటోలతో సహా తెలియజేసే ప్రయత్నం చేయాలని, మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఫ్లోరోసిస్ సమూలంగా నిర్మూలించామని, ఇది గొప్ప విజయమని, ఫ్లెక్సీలు రాష్ట్ర, జిల్లా ప్రగతిని వివరించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి శాఖ ఉత్సవాలను ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఉత్సవాలు నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు. ప్రతి శాఖ ద్వారా నాడు – నేడుపరిస్థితిని ఫోటోల ద్వారా వివరించాలన్నారు. ఆయా శాఖల్లో బాగా పని చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన అర్హులైన వారికి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందచేయాలన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌క్రిష్ణారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సూర్యాపటే కలెక్టర్ వెంకటరావులు, ఎస్పీలు,అ పూర్వ రావు, రాజేష్‌చంద్ర, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఉత్సవాల నిర్వహణపై తీసుకున్న చర్యలను వివరించారు. అదేవిధంగా ఆయా తేదీలలో నిర్వహించనున్న కార్యక్రమాల సందర్భంగా అవసరమైన ఏర్పాటు, ఆయా రోజుల వారి నిర్వహించే కార్యక్రమాలపై అధికారులకు ఇది వరకే ఆదేశించడం జరిగిందని, అధికారులతో పాటు ప్రజాప్రతినిధులందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పలువురు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇన్ని రోజులు చేసిన పనిని గొప్పగా చెప్పుకునేందుకు ఇది చక్కటి అవకాశంగా మార్చుకోవాలని, అలాగే ఈ ఉత్సవాలు ప్రజాప్రతినిధులకు కూడా మంచి అవకాశం అని సలహాలు, సూచనలు అందజేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత, కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర గీత కార్మికుల సహకార సంఘం ఛైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర గొర్రెల పెంపకం సహకార సంస్థ ఛైర్మన్ మేకల బాలరాజుయాదవ్, ట్రైకార్ ఛైర్మన్ రాంచంద్రనాయక్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జడ్పీఛైర్మన్ సందీప్‌రెడ్డి, శాసనసభ్యులు రవీంద్రకుమార్, పైళ్ళ శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రావు, బొల్లం మల్లయ్యయాదవ్, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, నల్గొండ జిల్లా గ్రందాలయ సంస్థ ఛైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## అంగరంగ వైభవంగా శీతల పరమేశ్వరి (బొడ్రాయి) పునఃప్రతిష్ట



వలిగొండ, ప్రభాతవార్త :

వలిగొండ పట్టణంలో జరుగుతున్న శీల పరమేశ్వరి (బొడ్రాయి) పునఃప్రతిష్ట కార్యక్రమాలు పునఃప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రాత:కాల అర్చన వేద పారాయణ, సామూహిక కుంకుమార్చన జలాధివాసం ఘనంగా నిర్వహించారు. కుంకుమార్చనలో వందలాది మంది మహిళలు, యువతిలు పాల్గొనగా పరిసర ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అదేవిధంగా బొడ్రాయికి జలాభిశేకం చేయడానికి ఆడపడుచులంతా జలబిందెలు తీసుకుని బొడ్రాయి వరకు చేరుకోవడంతో ఇసుక చల్లితే రాలనంత మంది భక్తులు రావడంతో జనసంద్రం అయ్యింది. వలిగొండ పట్టణంలో ఏ వీధులు చూసినా ఆడపడుచులు జలబిందెలతో దర్శనం ఇస్తున్నారు. పట్టణం మొత్తం ఆడపడుచులతో నిండిపోయింది. కనివిని ఎరుగని రీతిలో జన సంద్రమైనది. మహిళలు, భక్తులు పోటెత్తడంతో పోలీసులు దారి మళ్ళీంచారు. కార్యక్రమ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. నిర్వహకులు పోలీసులు సహకారం అందజేస్తున్నారు. స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్ పట్టణంలో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం నిర్వహించిన దాన్యోధివాసం, పుష్పదివాసం బొడ్రాయిపై వడ్లు, బియ్యం, పూలు పోయుటకు ఉదయం కూడా అధిక సంఖ్యలో మహిళామనులు పాల్గొనడంతో పట్టణం మొత్తం జనసంద్రం అయ్యింది. పట్టణంలో ఎక్కడ చూసినా జనంతో నిండిపోయింది.





## సైదాపురం చెరువుపై రియల్టర్ల కన్ను



రియల్ ఎస్టేట్ పేరుతో చెరువును పూడుస్తున్న వైనం

గతంలో ఉన్న తహశీల్దార్ భూమిని మాన్యువల్ కన్వర్షన్ ఇచ్చారు : రియల్టర్

భూమి కన్వర్షన్ లేదు : తహశీల్దార్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** మండల పరిధిలోని సైదాపురం చెరువుపై రియల్టర్ల కన్ను పడింది. భూముల ధరలు రోజురోజుకూ పెరుగుతుండడంతో రియల్ ఎస్టేట్ పేరుతో డెవలప్‌మెంట్ చేస్తున్నామంటూ చెబుతూ చెరువును పూడ్చేస్తున్నారు. కాగా ఇది గ్రామానికి చెందిన పట్టా భూమి కావడంతో ఈ సర్వే నెంబర్‌లో ఉన్న ఏడెకరాల భూమిని గతంలో ఉన్న తహశీల్దార్ మాన్యువల్‌గా కన్వర్షన్ ఇచ్చారని రియల్టర్లు చెబుతున్నారు. ఆ భూమిని ఇప్పుడు వైటిడిఏ పర్మిషన్ తీసుకోవడం కోసం లెవల్ చేస్తున్నామని, ఈ భూమి చెరువులో లేదంటున్నారు. చెరువులో ఉంటే ఈ భూమికి అధికారులు ఎలా కన్వర్షన్ ఇచ్చారని చెబుతున్నారు. తమది పట్టా భూమి, కన్వర్షన్ ఉన్నందున తమ భూమిని డెవలప్మెంట్ చేస్తున్నామంటున్నారు.

రికార్డు ప్రకారం.. భూమి కన్వర్షన్ లేదు : తహశీల్దార్

ప్రస్తుతానికి వారి దగ్గర ఉన్న రికార్డు ప్రకారం కన్వర్షన్ లేదు. కానీ గతంలో ఉన్న తహశీల్దార్ వారికి మ్యానువల్‌గా కన్వర్షన్ రాసి ఇచ్చారని అంటున్నారు. వారి దగ్గర ఉన్న కన్వర్షన్ పత్రాన్ని తీసుకొని వచ్చాక వాటిని పరిశీలించి అప్పుడు తగు చర్యలు తీసుకుంటాం. అప్పటివరకు డెవలప్మెంట్ చేస్తున్న రియల్టర్‌కు తాత్కాలికంగా డెవలప్మెంట్ పనులు ఆపాలని ఆదేశించాం.





